TGTEL/26/A0372

# మన మహతి న్యూస్

## తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాస్ జాదవ్ సంపుటి : 01 సంచిక : 20 శనివారం, ఫిబ్రవరి 14, 2026 , పేజీలు - 5 వెల: 4/- manamahatinews.com

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం

## ముఖ్యమంత్రిని అభినందించిన ప్రియాంక



**ఢిల్లీ, ఫిబ్రవరి 13 :** దేశ రాజధాని ఢిల్లీలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటిస్తున్నారు. హస్తినలో సీఎం పర్యటన షెడ్యూల్ బిజీ బిజీగా సాగుతోంది. రెండు రోజుల పర్యటనలో భాగంగా పలువురు నేతలతో రేవంత్ సమావేశమవుతున్నారు. శుక్రవారం) ఏఐసీసీ జనరల్ సెక్రటరీ ప్రియాంక గాంధీని ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ సాధించిన ఘన విజయంపై చర్చ జరిగింది.మున్సిపల్ ఎన్నికల విజయంపై హర్షంతెలంగాణలో మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ సాధించిన విజయంపై ప్రియాంక గాంధీ హర్షం వ్యక్తం చేశారు. పట్టణ ప్రాంతాల్లో పార్టీకి వచ్చిన మద్దతు ప్రజల విశ్వాసానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఈ విజయంతో పార్టీ కేడర్‌లో నూతన ఉత్సాహం నెలకొన్నదని, భవిష్యత్తు ఎన్నికల కోసం ఇది బలమైన పునాది అని ఆమె అభిప్రాయపడ్డారు.సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక అభినందనలుముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రియాంక గాంధీ ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బలోపేతం చేయడంలో ఆయన నాయకత్వం కీలక పాత్ర పోషించిందని ప్రశంసించారు. పార్టీ శ్రేణులతో సమన్వయం, ఎన్నికల వ్యూహరచన, స్థానిక స్థాయిలో బలమైన ప్రచారం ఇవి విజయానికి దోహదపడ్డాయని ఆమె అభిప్రాయపడ్డారు.సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై చర్చఈ సందర్భంగా సీఎం రేవంత్ తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రియాంక గాంధీకి వివరించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం వల్లే పట్టణ ఓటర్లు కాంగ్రెస్ పార్టీకి ఘన విజయం కట్టబెట్టారని తెలిపారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరువ కావడం, పారదర్శక పాలన అందించడం వల్ల ప్రజలు కాంగ్రెస్ పాలనపై సంతృప్తిగా ఉన్నారని ఆయన వివరించారు.కాంగ్రెస్ బలోపేతంపై దృష్టిఈ భేటీలో తెలంగాణలో హస్తం పార్టీ బలోపేతం కావడంపై కూడా చర్చ జరిగినట్లు తెలుస్తోంది. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పార్టీ శక్తిని మరింత పెంచే దిశగా కార్యాచరణ రూపొందించాలని నిర్ణయించినట్లు సమాచారం. తెలంగాణలో కాంగ్రెస్ విజయవంతమైన పాలన కొనసాగించేందుకు కేంద్ర నాయకత్వం సంపూర్ణ మద్దతు ఉంటుందని ఆమె హామీ ఇచ్చినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఈ సమావేశం తెలంగాణ రాజకీయాల్లో ప్రాధాన్యం సంతరించుకుంది. మున్సిపల్ ఎన్నికల విజయంతో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో తన ఆధిపత్యాన్ని మరింత బలపరిచినట్లు సంకేతాలు అందుతున్నాయి. మొత్తంగా, ఢిల్లీలో జరిగిన ఈ భేటీ కాంగ్రెస్‌కు కొత్త ఉత్సాహాన్ని నింపినట్లుగా కాంగ్రెస్ శ్రేణులు పేర్కొంటున్నాయి.

## కాంగ్రెస్ దౌర్జన్యంతో గెలిచింది



**హైదరాబాద్:** తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఫలితాలు వెలువడుతున్న సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు స్పందించారు. బీజేపీని ఓడించేందుకు ఎంఐఎం, కాంగ్రెస్, బీఆర్ఎస్ కుమ్మక్కయ్యాయంటూ ఆరోపించారు. 'మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి ఓట్ల శాతం పెరిగింది. దాదాపు 350 వార్డుల్లో మనం సత్తా చాటబోతున్నాం. అధికార దుర్వినియోగం, పోలీసుల దౌర్జన్యంతో కాంగ్రెస్ గెలిచింది.నారాయణపేట, ఆదిలాబాద్, కొత్తగూడెం, వైరాలో తొలిసారి విజయం సాధించాం. చాలా వార్డుల్లో 2 నుంచి 25 ఓట్ల తేడాతో ఓడిపోయాం. ఈ ఎన్నికల్లో బీజేపీ బలం పెరిగింది.. దీ=ూ ఓట్ల శాతం తగ్గింది. 20 శాతం ఓట్లు బీజేపీకి పెరిగాయి. ఈ ఎన్నికల్లో బీజేపీ నైతికంగా విజయం సాధించింది. ఈ ఫలితాలు అధికార పార్టీకి హెచ్చరిక. క్షేత్రస్థాయిలో బీజేపీ బలం పుంజుకుంది' అని అన్నారు.

## ఏదులపురం మున్సిపాలిటీ

## మొత్తం వార్డులు -32


**ఖమ్మం జిల్లా :**

15వ వార్డు కాంగ్రెస్ ఏకగ్రీవం. 31 వార్డులలో కాంగ్రెస్ 24 CPM -2, BRS-2 CPI-2 ఇండిపెండెంట్ – 1 గెలుపు.

1వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చింతమల్ల రవీంద్ర నాథ్ విజయం.
2వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి ఏనుగు సరూప విజయం
3వ వార్డు స్వాతంత్ర అభ్యర్థి కొమరగిరి సత్యవతి విజయం.
4వ వార్డు కాంగ్రెస్ బోయిన కుమారి విజయం.
5వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి బానోతు నాగేంద్ర ప్రసాద్ విజయం
6వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి ఏమి రెడ్డి శివదేవి విజయం
7వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి బుర్ర మహేష్ విజయం.
8వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి సంగాని సుశీల విజయం.
9వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి కందుకూరి శేషమ్మ విజయం.
10వ వార్డు BRS అభ్యర్థి పేరుమల్లపల్లి మరియమ్మ విజయం
11వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి పేరం వెంకటలక్ష్మి విజయం
12వ వార్డు BRS అభ్యర్థి మెర్రీ మేకల సత్యనారాయణ విజయం
13వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి బైరి కోటేశ్వరావు విజయం
14 వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి తమ్మినేని నవీన్ విజయం.
15వ వార్డు తమ్మినేని మంగతాయి ( ఏకగ్రీవం)
16 వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఇనప రాంబాబు విజయం
17వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి గుండుగొర్ల కృష్ణకుమారి విజయం
18వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి పొందూరి అరుణ విజయం.
19వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి మాలాది శిరీష విజయం
20 వ వార్డు సిపిఎం అభ్యర్థి గుది మల్లయ్య విజయం.
21 వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి కోటమర్తి సునీత విజయం.
22వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి సోము వెంకటరెడ్డి విజయం
23వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి పొక బర్తని అనిత విజయం
24వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి బానోత్ భాస్కర్ విజయం
25వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి కడవ నవీన్ కుమార్ విజయం.
26వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి బానోతు దివ్య విజయం
27వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి భూక్య పూలచంద్ విజయం
28వ వార్డు CPI దండి రంగారావు విజయం
29 వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి వెంపటి ఉమ వి జయం.
30వ వార్డు cpi అభ్యర్థి దండు శ్రీజ విజయం
31వ వార్డు సిపిఎం అభ్యర్థి ఊరిడి హైమవతి విజయం.
32 వ వార్డు ఎజూఅ అభ్యర్థి మామిళ్ళ శ్రీనాథరెడ్డి విజయం


# తెలంగాణ మున్సిపల్ ఎన్నికలు

## - 64 స్థానాల్లో కాంగ్రెస్ గెలుపు



**హైదరాబాద్ :** సార్వత్రిక సమరాన్ని తలపించిన మున్సిపల్ సమరంలో ఇప్పటివరకు వచ్చిన ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ హవా కొనసాగిస్తోంది. ఇప్పటివరకు వెలువడిన ఫలితాల్లో అధికార పక్షం అత్యధిక మున్సిపాలిటీలపై జెండా ఎగురవేసింది. 64 మున్సిపాలిటీలను తన ఖాతాలో వేసుకుంది. బీఆర్ఎస్ 13 మున్సిపాలిటీలను గెలుచుకుంది. ఫార్వర్డ్ బ్లాక్ వడ్డేపల్లి మున్సిపాలిటీని సొంతం చేసుకుంది.ఇండిం పెండెంట్లతో చాలా చోట్ల హంగ్ : స్వతంత్రుల పోటీతో కూడా చాలా చోట్ల హంగ్ ఏర్పడింది. ఇప్పటివరకు 38 మున్సిపాలిటీల్లో హంగ్ ఏర్పడింది.ఏ పార్టీకి.. ఏ మున్సిపాలిటీ.కాంగ్రెస్ : నేరేడుచర్ల, హుజూర్‌నగర్, హాలియా, కోదాడ, సూర్యాపేట, నందికొండ, చండూరు, చిట్యాల, భూత్పురు, ధర్మపురి, భీమ్?గల్, బిచ్కుంద, బాన్సువాడ, ఎల్లారెడ్డి, చొప్పదండి, సుల్తానాబాద్, చెన్నూరు, మంథని, హుస్నాబాద్, మరిపెడ, డోర్నకల్, నారాయణఖేడ్, సంగారెడ్డి, ఆందోలు–జోగిపేట, సదాశివపేట, రామాయంపేట, హుజూరాబాద్, కొల్లాపూర్, మద్దూరు, పెబ్బేరు, స్టేషన్ ఘన్?పూర్, మధిర, అశ్వారావు పేట, ఇల్లెందు, ములుగు, ఆత్మకూరు, కల్వకుర్తి, వైరా, కల్లూరు, పరకాల, సత్తుపల్లి, ఆలేరు, యాదగిరి గుట్ట, నాగర్?కర్నూలు, మిర్యాలగూడ, మక్తల్, కోస్గి, ఆర్మూర్, పెద్దపల్లి, చేవెళ్ల, శంకర్?పల్లి, షాద్?నగర్, కొడంగల్, కొత్తకోట, మోత్కురు, ఏదులాపురం, లక్షెట్టిపేట, చౌటుప్పల్, భువనగిరి, నిర్మల్, నర్సంపేట, భూపాలపల్లి, కోరుట్ల, తాండూరు.బీఆర్ఎస్ : గడ్డిపోతారం, గుమ్మడిదల, అయిజ, ఇబ్రహీంపట్నం, తొర్రూర్, చేర్యాల, తిరుమలగిరి, ఆమన్‌గల్, మూడు చింతలపల్లి, సిరిసిల్ల, తూప్రాన్, దుబ్బాక, గజ్వేల్.బీజేపీ : మున్సిపాలిటీ ఖాతా తెరవలేదు, వార్డులు మాత్రమే గెలిచారు.ఫార్వర్డ్ బ్లాక్ : జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మున్సిపాలిటీని ఫార్వర్డ్ బ్లాక్(సింహం గుర్తు) కైవసం చేసుకుంది. మొత్తం 10 వార్డుల్లో ఎనిమిది చోట్ల ఫార్వర్డ్ బ్లాక్ తరఫున బరిలోకి దిగిన అభ్యర్థులు జయకేతనం ఎగురవేశారు. మిగతా రెండు స్థానాల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కో స్థానాన్ని గెలుచుకున్నాయి. మెదక్‌జిల్లా రామాయంపేట మున్సిపాలిటీ 24, 26 వార్డుల నుంచి పోటీ చేసిన భార్యాభర్తలైన కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించారు.ఖమ్మంలో టీడీపీ అభ్యర్థి గెలుపు : ఖమ్మం జిల్లా మధిర మున్సిపాలిటీలోని 10వ వార్డులో టీడీపీ అభ్యర్థి బోడేపూడి రేవతి జయకేతనం ఎగురవేశారు. బీఆర్ఎస్ అభ్యర్థి పెదపూడి సుధాకర్‌పై ఆమె విజయం సాధించారు. సంగారెడ్డి జిల్లా రామాయంపేట మున్సిపాలిటీ 24, 26 వార్డుల నుంచి పోటీ చేసిన భార్యాభర్తలైన కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించారు.వడ్డేపల్లి మున్సిపాలిటీ ఫార్వర్డ్ బ్లాక్ కైవసం : జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మున్సిపాలిటీని ఫార్వర్డ్ బ్లాక్(సింహం గుర్తు) కైవసం చేసుకుంది. మొత్తం 10 వార్డుల్లో ఎనిమిది చోట్ల ఫార్వర్డ్ బ్లాక్ తరఫున బరిలోకి దిగిన అభ్యర్థులు జయకేతనం ఎగురవేశారు. పోటీచేసిన భార్యభర్తలు 24, 26 వార్డుల నుంచి విజయం సాధించారు.

## గురుకుల సిబ్బందికి హెల్త్‌కార్డులు ఇవ్వాలి



**హైదరాబాద్,:** ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా గురుకులాల్లోని ఉద్యోగులకు హెల్త్‌స్కీమ్ వర్తింపజేయాలని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల ఉపాధ్యాయ సంఘం ప్రకటనలో డిమాండ్ చేసింది. మాడల్, ఎయిడెడ్, గురుకుల పాఠశాలల ఉపాధ్యాయులకు వర్తింపజేసే అంశంపై స్పష్టతనివ్వలేదని సంఘం చైర్మన్ రామలక్ష్మణ్, నాయకులు బాలస్వామి, రవి తెలిపారు.మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గురుకులాల నిర్వహణకు ప్రభుత్వం రూ.75 కోట్లను మంజూరు చేసింది. ఈ మేరకు బీసీ సంక్షేమశాఖ కార్యదర్శి శ్రీధర్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.


# ఎన్నికల్లో ఓడిపోయామని బాధపడకండి

## - గులాబీ శ్రేణులకు ధైర్యం చెప్పిన కేటీఆర్



**హైదరాబాద్, ఫిబ్రవరి 13 :** మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ భవన్ వేదికగా కేటీఆర్ శుక్రవారం మీడియాతో మాట్లాడారు. మున్సిపల్ ఎన్నికల్లో మెరుగైన ఫలితాలు సాధించామని వ్యాఖ్యానించారు. తమ విజయంతో కాంగ్రెస్ నేతల నోళ్లు మూతపడ్డాయని విమర్శించారు. మున్సిపల్ ఎన్నికల్లో మనం ఓడిపోయామని బాధపడొద్దని గులాబీ శ్రేణులకు ధైర్యం చెప్పారు. 'నేనే రాజు.. నేనే మంత్రి' అన్నవాళ్లు చరిత్రలో కలిశారని కేటీఆర్ అన్నారు. రేవంత్‌రెడ్డికి దమ్ముంటే ఫిరాయింపు ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ఎన్నికలకు వెళ్లాలని సవాల్ విసిరారు.మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ కార్యకర్తలు బాగా పనిచేశారని కేటీఆర్ ప్రశంసించారు. 117 స్థానాల్లో మాకు మంచి ఫలితాలు వచ్చాయని కేటీఆర్ తెలిపారు. పలు జిల్లాల్లో అధికార దుర్వినియోగం జరిగిందని ఆరోపించారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కయ్యాయని విమర్శించారు. సింగరేణి ప్రాంతంలో సీపీఐతో కలిసి పోటీ చేశామన్న కేటీఆర్.. కాంగ్రెస్, బీజేపీని అడ్డుకునేందుకే సీపీఐతో కలిసి పోరాడామని చెప్పుకొచ్చారు. కొత్తగూడెం కార్పొరేషన్‌లో సీపీఐకి మద్దతిచ్చామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పేర్కొన్నారు.

## సేవా తీర్థ్‌లో ప్రతి క్షణం దేశ హితం కోసమే పనిచేస్తాం



**న్యూ ఢిల్లీ :** సేవా తీర్థ్‌లో ప్రతి క్షణం దేశ హితం కోసమే పనిచేస్తామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. సేవా తీర్థ్, కర్తవ్య భవన్ ఏ చక్రవర్తి ఆకాంక్షలను నెరవేర్చడానికి కాదని, భారతీయుల ఆకాంక్షలను నెరవేర్చడానికి నిర్మించి ఒదన్నారు. సేవా తీర్థ్, కర్తవ్య భవన్ 1, 2 లను ప్రారంభించిన అనంతరం ప్రధాని మోదీ ప్రసగించారు. "వికసిత్ భారత్ దిశగా మనం ముందుకెళ్తున్నాం. లక్ష్య సాధనలో బానిసత్వపు ఆనవాళ్ల నుంచి బయటపడాలి. ప్రాణాలు అర్పించిన సైనికులకు గతంలో స్మారక చిహ్నం లేదు. మేం వచ్చాక నేషనల్ వార్ మెమోరియల్, పోలీసు స్మారకం నిర్మించాం. రేస్ కోర్సు పేరును లోక్‌కల్యాణ్ మార్గ్‌గా మార్చాం. ఈ కొత్త భవనాలు, మనదేశ గౌరవాన్ని మరింత పెంచుతాయి. ఢిల్లీలోని స్మారక భవనాలు దేశ ప్రజలకు ప్రేరణ కలిగించాలి. మొఘల్ గార్డెన్స్ పేరును అమృత్ ఉద్యాన్‌గా మార్చాం. బానిసత్వం గుర్తుల నుంచి పూర్తిగా బయటకు రావాలి" అని మోదీ పేర్కొన్నారు."ఈ భవనాలన్నీ బ్రిటిష్ ఇండియా హయాంలో కట్టారు. ఇవన్నీ చూస్తే బానిసత్వపు ఆనవాళ్లు గుర్తుకువస్తాయి. దేశానికి రాజధానిగా తొలుత కోల్‌కతా ఉండేది. కోల్‌కతాలో ఆందోళనలు పెరగడంతో సవాళ్లు ఎదుర్కొన్నారు. 1911లో బ్రిటిషర్లు రాజధానిని కోల్‌కతా నుంచి ఢిల్లీకి మార్చారు. సౌత్‌బ్లాక్, నార్త్‌బ్లాక్ భవనాలు పూర్తిగా బ్రిటిష్ డిజైన్ల మేరకు నిర్మించారు. సేవా తీర్థ్, కర్తవ్య భవన్ మన స్వేచ్ఛ, స్వయంపాలనకు సంకేతం. ఈ భవనాలను జాతికి అంకితం చేస్తున్నాం.

## ప్రజా పాలన ఫలితమే ఈ విజయం



**హైదరాబాద్:** తెలంగాణ మున్సిపాలిటీ, కార్పొరేషన్ ఎన్నికల ఫలితాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. రాష్ట్రవ్యాప్తంగా 116 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్లలో అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ పార్టీకి అఖండ విజయాన్ని కట్టబెట్టిన రాష్ట్ర ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ విజయం లక్షలాది కాంగ్రెస్ కార్యకర్తల శ్రమ ఫలితమని.. పార్టీ పట్ల వారికి ఉన్న అనంతమైన అభిమానానికి నిదర్శనమని కొనియాడారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు.భుజాలు కాయలు కాసేలా పార్టీ జెండాను మోసి, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లిన ప్రతి కార్యకర్తకు ఈ విజయం అంకితమని రేవంత్ అన్నారు. రాష్ట్రంలో రెండేళ్ల ప్రజాపాలన, పేద– మధ్య తరగతి ప్రజల సంక్షేమం, ప్రపంచ స్థాయి ప్రణాళికలు, కార్యాచరణతో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు ఈ తీర్పు ద్వారా తమ సంపూర్ణ ఆమోదం తెలిపారని అన్నారు. ఈ విజయం తమ బాధ్యతను మరింత పెంచిందన్నారు రేవంత్. రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమం, పారదర్శక పాలనకు పునరంకితం అవుతామన్నారు. భవిష్యత్?లో ప్రతి మున్సిపాలిటీ, మున్సిపల్ కార్పొరేషన్‌ను గొప్పగా అభివృద్ధి చేసి ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని చెప్పుకొచ్చారు.

# మూడు చింతలపల్లి మున్సిపల్ కేశవపూర్ 10వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి ఘన విజయం

## ప్రజల విశ్వాసంతో గెలిచిన గోవర్ధన్ రెడ్డి

## -- అభివృద్ధే లక్ష్యమని వెల్లడి

**మన మహతి న్యూస్ మేడ్చల్ జిల్లా మూడు చింతలపల్లి:** మూడు చింతలపల్లి మున్సిపల్ పరిధిలోని కేశవపూర్ గ్రామం 10వ వార్డు కౌన్సిలర్‌గా కాంగ్రెస్ అభ్యర్థి మెరుపటి గోవర్ధన్ రెడ్డి తన సమీప ప్రత్యర్థి, రెడ్డి జాగ్రత్తి అధ్యక్షుడు మాధవ రెడ్డిపై ఘన విజయం సాధించారు. మొట్టమొదటిసారిగా ఏర్పడిన మూడు చింతలపల్లి మున్సిపాలిటీలో పోటీ తీవ్రంగా ఉన్నప్పటికీ, ప్రజల సంపూర్ణ మద్దతుతో గెలుపొందడం ఎంతో సంతోషంగా ఉందని గోవర్ధన్ రెడ్డి తెలిపారుతనపై నమ్మకంతో కేశవపూర్ ప్రజలు ఓట్లు వేసి గెలిపించినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల అధిక మెజారిటీతో గెలుపు సాధించడం తనపై బాధ్యతను మరింత పెంచిందని, ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని స్పష్టం చేశారు. ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ విజయానికి కృషి చేసిన సుంకు కృష్ణారెడ్డి, గొప్ప శ్రీధర్ రెడ్డి, వేముల నరేందర్ రెడ్డి, బుట్టంగారి వెంకట్ రెడ్డి, పల్లెపు స్వామి తదితరులతో పాటు తనకు సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరున కృతజ్ఞతలు తెలిపారు





# మక్తల్.మున్సిపాలిటీ. ఎన్నికల్లో. 12 స్థానల్లో. కాంగ్రెస్ కైవసం.

**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా**

**మక్తల్ మున్సిపాలిటీలో 16 వార్డులు ఉండగా**

6.వ వార్డు బిజెపి అభ్యర్థి మృతి చెందడంతో ఎన్నిక వాయిదా

15 వార్డులకు ఎన్నికలు జరగగా

మక్తల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ కైవసం.

కాంగ్రెస్......12

బిజెపి ........03

బిఆర్ఎస్....00




1)రాజశేఖర్ రెడ్డి బిజెపి గెలుపు

2) టప్ప కృష్ణయ్య బీజేపీ గెలుపు

3) మహేష్.కాంగ్రెస్ గెలుపు

4) కావలి నరసింహ బిజెపి విజయం

5) వెంకటేష్ కాంగ్రెస్ గెలుపు

7) కలాల్ శ్రీవిద్య కాంగ్రెస్ గెలుపు

8) జట్ల అనిత కాంగ్రెస్ గెలుపు

9) శైవి రెడ్డి కాంగ్రెస్ విజయం

10) కర్రెం చెన్నమ్మ కాంగ్రెస్ విజయం

11) నహీద బేగం.కాంగ్రెస్ గెలుపు

12) రహీం పటేల్. కాంగ్రెస్ విజయం విజయం

13) మక్తల్ సరిత..కాంగ్రెస్ గెలుపు

14) వాకిటి మానస కాంగ్రెస్ విజయం. గెలుపు. 15) కోళ్ల సంధ్య.కాంగ్రెస్ విజయం

16) అల్మారి పావని కాంగ్రెస్ విజయం. గెలుపు గెలిచిన అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలియజేసిన మంత్రివర్యులు వాకిటి శ్రీహరి.

# దివ్య కళ్యాణ్ ఎంగేజ్మెంట్ కు హాజరైన లావుడియా పల్లవి రాజు నాయక్ విజయ హేమ నాయక్ బంధుమిత్రులు







**భూపాలపల్లి జిల్లా ఫిబ్రవరి 13 న్యూస్** భూపాలపల్లి జిల్లా దీక్షకుంట బోనగిరి పల్లె గ్రామంలో ఈరోజు లావుడియా వనిత గోవర్ధన్ కుమారుడు లావుడియా కళ్యాణ్ కు ఘనంగా ఎంగేజ్మెంట్ నిర్వహించడం జరిగింది ఎంగేజ్మెంట్ కు హాజరైన బంధుమిత్రులు రాజకీయ నాయకులు కుల సంఘ నాయకులు లావుడియా శారద రామ్ నాయక్ జ్యోతి బాలు నాయక్ చాంది దాసు నాయక్ సరోజన విజయ రఘురాం లలితా కరణ్ విజయ హేమ నాయక్ శ్రావణ్ శ్రీవిద్య శ్రీకాంత్ జీవన శ్రీ సెహ్వాగ్ సరిత గణపతి సునీత సునీల్ కల్పన గోపాల్ కవిత జపాల్ సంధ్యా సందీప్. సుజాత ఉదయ్ సింగ్ మమత సంతోష్ సరిత జెల్ సింగ్ అజ్మీర ఆనంద రవి నాయక్ హట్కర్ రజిత రాజన్న అజ్మీర వసంత చీమన్ నాయక్ అరవింద్ నాయక్ అనిల్ వెంక టేష్ విమల జాట్ మాల్ పొరిక వనిత రవినాథ్ భూక్య మౌనిక మురళి అర్జున్ రాథోడ్ రాజేశ్వరి బాలాజీ ఉదయ్ శ్రీ సరిత సంజీవ్ భోజ నాయక్ మంగ లక్ పతి. సుమలత రజిత సింగ్. మౌనిక శీను రామన్న యాకూబ్ వినోద్ వి.పి సింగ్ రమేష్ చంద్రారెడ్డి మోహన్ రెడ్డి కార్తీక్ దివ్య కళ్యాణ్ ఎంగేజ్మెంట్ కు హాజరై ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది

# పాత పాల్వంచలో మరోసారి సత్తా చాటిన కొత్వాల





**మన మహతి న్యూస్ ప్రతినిధి పాల్వంచ:** కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కు జరిగిన ఎన్నికల్లో పాత పాల్వంచలో కొత్వాల తన సత్తా నిరూపించారు. ఈ నెల 11 తేదీన జరిగిన ఎన్నికల్లో పాల్వంచ 46 వ డివిజన్ కొత్వాల సతీమణి విమలా దేవి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థినిగా పోటీ చేశారు. శుక్రవారం జరిగిన కౌంటింగ్ లో ఆమె తన సమీప ప్రత్యర్థి సిపిఐ అభ్యర్థిని మహ్మద్ జిలానీ బేగం పై 442 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. కాంగ్రెస్ అభ్యర్థిని విమలాదేవి కి 1005 ఓట్లు రాగా సిపిఐ అభ్యర్థి మొహ్మద్ జిలానీ బేగంకి 563 ఓట్లు,బి.ఆర్.యస్. అభ్యర్థిని పరిటాల శ్రీలతకి 367 ఓట్లు వచ్చి మూడవ స్థానంలో నిలిచారు. పాల్వంచలో కొత్వాల విమలాదేవిల విజయోత్సవం46వ డివిజన్ నుండి విజయం సాధించిన కొత్వాల విమలాదేవి, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు లు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. అనుబోస్ కళాశాల కౌంటింగ్ కేంద్రం నుండి పాత పాల్వంచలోని వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మిత్రులు కొత్వాల పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ జిల్లా ఎ.కొండూరు కస్తూర్బా గాంధీ బాలికల వసతి గృహాన్ని పరిశీలించి బాలికలను ఓదార్చిన

## - వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు దేవినేని అవినాష్!





**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ ఏ.కొండూరు న్యూస్:ఫిబ్రవరి.14** ఎన్టీఆర్ జిల్లా ఏ.కొండూరులో గల కస్తూరి గాంధీ బాలికల వస్తే గృహాన్ని పరిశీలించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు దేవినేని అవినాష్. ఈ సందర్భంగా 12.మంది విద్యార్థినిలను ఎలుకలు కరిస్తే విషయం బయటకు పొక్కకుండా చూసిన పాఠశాల సిబ్బంది అంటూ ఫైర్ అయ్యారు. ఇక్కడ చదివే విద్యార్థులకు కనీసం సదుపాయాలు కల్పించిన దుస్థితిలో ప్రభుత్వం ఉంది అంటూ విమర్శించారు. విద్యార్థినుల సమస్యలు వింటే గుండె తరుక్కు పోతుంది అని ఆవేదన వ్యక్తం చేశారు. వాళ్ళకు మెనూ ప్రకారం భోజనం పెట్టడం లేదు,కనీస సౌకర్యాలు కూడా కల్పించలేని పరిస్థితుల్లో ఉంది ప్రభుత్వం అని విమర్శించారు. డార్మిటరీలో పిల్లలు పడుకునే చోట ఎలుకలు పట్టే బోన్లు ఉన్నాయంటే పరిస్థితి అద్దం పడుతుంది. అధ్వాన్నమైన వాతావరణంలో విద్యార్థినులు చదువును అభ్యసిస్తున్న వైనం. పిల్లల చదువు నా బాధ్యత అనే మంత్రి నారా లోకేష్ నేడు ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. గత ఐదేళ్ల వైయస్ జగన్ పాలనలో చదువులు,పాఠశాలల రూపురేఖలు,పౌష్టికాహారం బాగుండేది. ఈ కూటమి రెండేళ్ల పాలనలో మమ్మల్ని పట్టించుకున్న పాపాన పోలేదని విద్యార్థినిలు వాపోయారన్న అవినాష్. పౌష్టికాహారంలో భాగంగా ఆదివారం పూట పెట్టే చికెన్ కూడా పెట్టడం లేదు. ఎలుకలు,దోమలు గురించి కొత్తగా చంద్రబాబుకు చెప్పాల్సిన పనిలేదు. గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రిలో ఎలుక కరవడంతో చిన్నారి మృతి చెందింన విషయం తెలిసిందే. కోట్లు ఖర్చుచేసి ఎలుకలు, పట్టే కార్యక్రమం దోమలపై దండయాత్ర అన్నారు. దోమలపై దండయాత్ర అంటూనే ఉన్నారు అవి ప్రజలపై దాడులు చేస్తూనే ఉన్నాయన్నారు. నాడు నేడు,సంక్షేమ హాస్టళ్ల అభివృద్ధిపై వేల కోట్లు ఖర్చు చేసిన ఘనత వైఎస్ జగన్ దే నువ్వు వివరించారు. ఒక్కనాడైనా పిల్లల చదువులు, వారి భవిష్యత్తు గురించి చంద్రబాబు ఒక సమావేశం నిర్వహించారా అని దేవినేని అవినాష్ ప్రశ్నించారు?. జిల్లా కలెక్టర్ ను కలిసి సమస్యల్ని వివరిస్తాం అని దేవినేని అవినాష్ తెలిపారుపసుపు కండవాలు వేసుకొని పని చేస్తున్న అధికారులు ఎవరైతే ఉన్నారోవారు ప్రజల సంక్షేమ కోసం పనిచేసేవారిగా ఉండాలని తెలిపారు ఎక్కడైతే సమస్య తలెత్తుతుందో అక్కడ తప్పని సరిగా ప్రతిపక్ష పార్టీగా వైసిపి ప్రశ్నిస్తుంది ఈ సందర్భంగా అవినాష్ తెలిపారు

# మక్తల్ మున్సిపాలిటీ. ఎన్నికల్లో.గెలుపొందిన. కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్‌లకు హార్దిక శుభాకాంక్షలు

## - మాగనూరు మండల అధ్యక్షులు ఆనంద్ గౌడ్.



**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.**మక్తల్ మునిసిపల్ ఎన్నికల్లో విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్‌లకు హార్దిక శుభాకాంక్షలు. మంత్రివర్యులు వాకిటి శ్రీహరి నాయకత్వం లో మీరు సాధించిన విజయం పార్టీకే కాదు , ప్రజలకు కూడా విజయం. మీరు చేసిన కృషి, అందిన మద్దతు మీ విజయానికి కారణం. మీరు ప్రజలకు చేసిన ప్రతిజ్ఞలు నెరవేర్చాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ నుంచి గెలుపొందిన అభ్యర్థులకు శుభాకాంక్షలు.

# సంగారెడ్డి, సదాశివపేట ఓటర్లకు హృదయ పూర్వక కృతజ్ఞతలు.

## - ఇచ్చిన హామీల మేరకు రూ.512 కోట్లు వెంటనే విడుదల చేయాలి.



**సంగారెడ్డి,ఫిబ్రవరి 13,మన మహతి న్యూస్:** సదాశివపేట మున్సిపాలిటీల ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి బలపరిచిన అభ్యర్థులకు ఓటేసి ఆశీర్వదించిన ప్రజలకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. అధికార పార్టీ ఎన్ని ప్రలోభాలకు పాల్పడినా, అధికార దుర్వినియోగానికి దిగినా ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి గణనీయమైన స్థానాలు ఇచ్చారు. ఇందుకు మరోసారి ప్రజలకు కృతజ్ఞతలు. మున్సిపల్ ఎన్నికల్లో అహర్నిశలు శ్రమించిన బిఆర్ఎస్ కార్యకర్తలకు, తెలంగాణ ఉద్యమ కారులకు, నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు. సంగారెడ్డి, సదాశివపేట పట్టణాలకే కాకుండా నియోజకవర్గంలోని గ్రామాల నుంచి వచ్చిన ప్రతి నాయకుడు, కార్యకర్త నిస్వార్థంగా కృషి చేశారు. వారి సేవలు ఎప్పటికీ మరువలేనివి. ఎన్నికల సమయంలో ×అంఖుఅ చీఫ్అశీఖుశ్రీ జశీఅస్త్రతీవంం పార్టీ అనేక హామీలు ఇచ్చింది. ప్రతి వార్డుకు రూ.8 కోట్ల ప్రత్యేక నిధులు ఇస్తామని ప్రకటించింది. ఆ **ప్రకారం వెంటనే:**

సంగారెడ్డి పట్టణానికి రూ.304 కోట్లు

సదాశివపేట పట్టణానికి రూ.208 కోట్లు

మొత్తం రూ.512 కోట్లు విడుదల చేయాలి

అదే విధంగా రెండు పట్టణాల్లో పేదల కోసం పది వేల ఇండ్ల స్థలాలు, పది వేల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రారంభించిన అభివృద్ధి పనులను పూర్తి చేయాలి. ప్రజలు కాంగ్రెస్ పార్టీకి నిధులు తెస్తారనే విశ్వాసంతో ఓటు వేశారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం వారి బాధ్యత. సంగారెడ్డి నియోజకవర్గ ప్రజల తరఫున, వారి ఎమ్మెల్యేగా నేను కాంగ్రెస్ నాయకులను హామీలు అమలు చేయాలని గట్టిగా కోరుతున్నాను. ఇవే కాకుండా:

పెన్షన్లను రూ.4,000లకు పెంచాలి

కల్యాణలక్ష్మి పథకంతో పాటు తులం బంగారం ఇవ్వాలిమహిళలకు ప్రతి నెల రూ.2,500 వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలి

రైతు భరోసా కింద ఎకరానికి రూ.15,000 అందించాలిప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని వెంటనే అమలు చేయాలని మరోసారి డిమాండ్ చేస్తున్నాను. ధన్యవాదములతో,చింత ప్రభాకర్ ఎమ్మెల్యే, సంగారెడ్డి నియోజకవర్గం


# క్రీడా.నైపుణ్యతను చాటిన. విద్యార్థులు



**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా** మక్తల్ నియోజకవర్గం. తెలంగాణ రాష్ట్రం షూటింగ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సిహెచ్ ఐలయ్య ఆదేశాల మేరకు, నారాయణపేట జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 8న మక్తల్ లో జరిగిన జిల్లా స్థాయి ఎంపికలో 100 మంది బాలికలు పాల్గొనగా, అందులో క్రీడా నైపుణ్యతను చాటిన ఎం .సమత, తేజశ్రీ, రేవతి, సంగీత, మౌనిక ,శివాని, ప్రణీత, లావణ్య, నందిని, మనగ్య లను ఈనెల 13 నుండి 15 వరకు యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మల రామంలో జరుగు రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ క్రీడలకు రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కోచ్ బి.గోపాలం, జట్టు మేనేజర్ చంద్రకళ పి ఈ టి ఆధ్వర్యంలో ఈనెల 13న తరలి వెళ్లినట్లు బి.గోపాలం తెలిపారు.

# మద్యం కుంభకోణంలో కింగ్ పిన్ వెనుక ఉన్న కింగ్ ను కూడా బయట పెట్టాలి

**- అసెంబ్లీ సమావేశంలో మైలవరం శాసనసభ్యులు వసంత కృష్ణప్రసాదు!**



**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ అమరావతి న్యూస్:ఫిబ్రవరి.14**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో శుక్రవారం ఉదయం శాసనసభ్యులు వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ.
దశల వారీగా మద్యపాన నిషేధం అంటూ 2019-24 వరకు అప్పటి ప్రభుత్వ మద్యం పాలసీ అమలు రాష్ట్ర ప్రజలను తీవ్రంగా ఇబ్బంది పెట్టిందన్నారు. అప్పట్లో నాణ్యమైన బ్రాండ్ లు అందుబాటులో లేవన్నారు. నాసిరకం మద్యంతో పాటు ధరలు కూడా భారీగా పెంచడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారన్నారు. మద్యం తయారీ కంపెనీల నుంచి లిక్కర్ కేసుపై రూ.250లు,బీరు కేసుపై రూ.150లు కమిషన్ల రూపంలో వసూలు చేసి,మద్యం వ్యాపారాన్ని ఒక వ్యవస్థీకృత నేరంగా మార్చారని అన్నారు. రూ.3500 కోట్ల భారీ మద్యం కుంభకోణం కాబట్టి నిందితులకు 300.రోజులు అయినా కూడా బెయిల్ ఇవ్వడం సాధ్యం కాదని సుప్రీంకోర్టు కూడా నిన్న స్పష్టం చేసిందన్నారు. అప్పటి ప్రభుత్వం అమలు చేసిన అసంబద్ధమైన విధానంతో నాణ్యమైన మద్యం ఇక్కడ లభించక ప్రజలు పక్క రాష్ట్రాల నుంచి వాహనాల ద్వారా మద్యం తరలించారన్నారు.
ఆనాటి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం తీసుకున్న మద్యం పాలసీ వల్ల పొరుగు రాష్ట్రాల నుంచి మద్యం తరలించే వేలాది ప్రజల వాహనాలు సీజ్ చేశారన్నారు. ఆయా వాహనాలు నిరుపయో గంగా పడి ఉన్నాయన్నారు. మద్యం అక్రమ రవాణాను తను సమర్థించడం లేదన్నారు. ఇదే క్రమంలో ఆనాటి పాలకులు చేసిన తప్పుల వల్ల సామాన్య ప్రజలు వాహనాలు సీజ్ అయ్యి నష్టపోయారని అన్నారు. అప్పట్లో సీజ్ చేసిన వాహనాలకు కనీస అపరాధ రుసుం విధించి వాటిని విడుదల చేసి ప్రజలకు తిరిగి స్వాధీనం చేయాలని కోరారు. గత ప్రభుత్వ తప్పుడు నిర్ణయాల కారణంగా బలై పోయిన వారిని దోషులుగా నిర్ధారించవద్దన్నారు.
దీనిపై రాష్ట్ర గనులు,భూగర్భ వనరులు,ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర సమాధానం ఇస్తూ 26,846 వాహనాలు సీజ్ చేశార ని,ఇందులో ఇప్పటికే నాయస్థానాల ఆదేశాల ప్రకారం 4,358 వాహనాలు విడుదల చేసినట్లు స్పష్టం చేశారు. మరో 18,047. వాహనాలు వేలం వేసినట్లు వివరించారు. మరో 4,041. వాహ నాలు కోర్టు ఉత్తర్వుల ప్రకారం విడుదల చేస్తామని అన్నారు.

# జిల్లాస్థాయి సీఎం కప్ క్రీడల సెలక్షన్స్ ప్రారంభించిన అదనపు ఎస్పీ డి ఎ ఆర్. ఎం.డి. రియాజ్ ఉల్ హక్



**మన మహతి న్యూస్ ప్రతినిధి. నారాయణపేట జిల్లా**
జిల్లాస్థాయి సీఎం కప్ క్రీడల ఎంపిక పోటీలు ఉత్సాహభరితంగా ప్రారంభమయ్యాయి. వాలీబాల్, కోకో క్రీడల సెలక్షన్ను అదనపు ఎస్పీ డి ఎ ఆర్.ఎం.డి. రియాజ్ ఉల్ హక్ అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని, అలాగే యువత క్రీడల్లో చురుకుగా పాల్గొనడం శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని అన్నారు. క్రీడలు కేవలం విజయం సాధించడానికే కాకుండా, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, జట్టు భావన పెంపొందించేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు. సీఎం కప్ వంటి పోటీలు గ్రామీణ ప్రాంతాల ప్రతిభావంతులైన క్రీడాకారులకు తమ ప్రతిభను ప్రదర్శించుకునే మంచి వేదికగా నిలుస్తాయని తెలిపారు. జిల్లా స్థాయిలో ఎంపికైన క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీల్లో కూడా ప్రతిభ చాటాలని ఆకాంక్షిస్తూ, నిర్వాహకులు పోటీలను పారదర్శకంగా, క్రమబద్ధంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివరెడ్డి, ఏ ఎం సి. డైరెక్టర్ శరణప్ప, డివైఎసీ వెంకటేష్, సీఎం కప్ ఇంచార్జ్ సాయినాథ్, నారాయణపేట క్రీడల అధ్యక్షులు వెంకటప్ప, కార్యదర్శి బాలరాజు, ఉపాధ్యాయులు, క్రీడాకారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# ఏ.కొండూర్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో వసతులపై సమీక్ష సమావేశం

**- నిర్వహించిన శాసనసభ్యులు కొలికపూడి!**



**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్:ఫిబ్రవరి.14**
శాసనసభ్యులు వారి కార్యాలయం నందు తిరువూరు నియోజకవర్గం పరిధిలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలలో వసతులు, మౌళిక సదుపాయాలు మరియు సమస్యలపై విద్యాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన శాసనసభ్యులు కొలికపూడి ఈ సమావేశంలో ఎన్టీఆర్ జిల్లా విద్యాధికారి చంద్రకళసర్వశిక్ష అసిస్టెంట్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ (ఏపీసీ) రజిని కుమారి పాల్గొన్నారు.

# సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ ఘన విజయం

## -- ప్రజలకు నిర్మల, జగ్గారెడ్డి కృతజ్ఞతలు.

**సంగారెడ్డి,ఫెబేవరి 13,మన మహతి న్యూస్:**
సదాశివపేట మున్సిపాలిటీల్లో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీకి ఘనమైన విజయాన్ని అందించిన ప్రజలకు నిర్మల, జగ్గారెడ్డి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం అహర్నిశలు శ్రమించిన నాయకులు, కార్యకర్తలకు పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. తాము ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు ఈ రెండు మున్సిపాలిటీల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని వారు స్పష్టం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రి దామోదర్ రాజనర్సింహ, జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి సహకారంతో సమగ్ర అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఇంతటి విజయాన్ని అందించిన సంగారెడ్డి, సదాశివపేట ప్రజలకు మరోసారి కృతజ్ఞతలు తెలియజేస్తూ, పట్టణాల అభివృద్ధి కోసం నిరంతరం పని చేస్తామని నిర్మల, జగ్గారెడ్డి పేర్కొన్నారు.





# అంగన్వాడీ కేంద్రం, ప్రజారోగ్య కేంద్రం పరిశీలించిన సర్పంచ్ విజయ భాస్కర్



**మన మహతి న్యూస్ లక్ష్మీదేవి పల్లి** సాటివారిగూడెం మండలంలోని చాతకొండ ఎస్సీ కాలనీ అంగన్వాడీ కేంద్రం మరియు సాటివారిగూడెం ప్రజారోగ్య కేంద్రాన్ని శుక్రవారం సర్పంచ్ సందర్శించారు. అంగన్వాడీలో చిన్నారులకు అందుతున్న పోషణపై వివరాలు తెలుసుకున్నారు. ప్రజలకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి సమర్థవంతంగా సేవలు అందించాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో శివాని, రజిని, కల్లాకుల నరేష్, రత్న పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో ఓట్ల లెక్కింపు







**మన మహతి న్యూస్ పాల్వంచ**
శుక్రవారం జరిగిన మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపులో కౌంటింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేసి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ను ప్రజలు అభినందిస్తున్నారు. ఓట్ల లెక్కింపు సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా లెక్కింపు కేంద్రాల మూడంచెల భద్రత ఏర్పాటు చేశారు. ఎన్నికల నియమావళి ప్రకారం సభలు, సమావేశాలు, విజయోత్సవ ర్యాలీలు నిర్వహించకూడదని ఆయన వెల్లడించారు

# విద్యార్థులు ఇంగ్లీష్‌పై పట్టు పెంచుకోవడం అత్యవసరం..!



**రాయపోల్, ఫిబ్రవరి 13 :** ప్రస్తుత గ్లోబల్ యుగంలో విద్యార్థులు ఇంగ్లీష్‌పై పట్టు పెంచుకోవడం అత్యంత అవసరమని ఇంగ్లీష్ ఉపాధ్యాయులు నర్సింలు గౌడ్, సంజీవులు అన్నారు. రాయపోల్ మండలం బేగంపేట ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఇంగ్లీష్ డే నిర్వహించారు. పాఠశాల ప్రాంగణంలో ఇంగ్లీష్ భాష ప్రాముఖ్యతను ప్రతిబింబించేలా విద్యార్థులు రంగవల్లులు వేయగా, సందేశాత్మక చిత్రాలు ఆకట్టుకున్నాయి. ఇంగ్లీష్ డేను పునస్కరించుకొని విద్యార్థులు ఇంగ్లీష్‌లో ప్రసంగాలు ఇచ్చారు. కొందరు కవితా పఠనం, సంభాషణలు, వ్యాసరచన వంటి కార్యక్రమాల్లో పాల్గొని తమ ప్రతిభను చాటారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. ఉన్నత విద్య, ఉపాధి అవకాశాలు, సాంకేతిక రంగాల్లో రాణించాలంటే ఇంగ్లీష్ భాషలో నైపుణ్యం అవసరమని పేర్కొన్నారు. రోజువారీ జీవితంలో ఇంగ్లీష్ మాట్లాడే అలవాటు పెంపొందించుకోవాలని విద్యార్థులకు సూచించారు. ప్రధానోపాధ్యాయులు ప్రమీల ఈ కార్యక్రమాన్ని అభినందించారు. ఇంగ్లీష్‌పై విద్యార్థుల్లో ఆసక్తి పెంచేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు.

# వేయిస్తంభాల గుడిలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు.. ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు..!



హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 13: చారిత్రక రుద్రేశ్వరస్వామి వేయిస్తంభాల దేవాలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఈనెల 14 నుంచి 18వ తేదీ వరకూ నిర్వహించనున్నారు. దేవాదాయ ధర్మదాయ శాఖ ఫెస్టివల్ అధికారి రాముల సునీత, ఆలయ కార్యనిర్వహణాధికారి డి.అనిల్‌కుమార్, ప్రధానార్చకులు గంగు ఉపేంద్రశర్మ ఉత్సవాల వివరాలను వెల్లడించారు.
ఫిబ్రవరి 14న ఉదయం ఐదున్నర గంటలకు ఉత్తిష్టగణపతికి పంచామృతాభిషేకం, రుద్రేశ్వరునికి రుద్రాభిషేకం అనంతరం సూర్యాలయంలో ఉత్సవ విగ్రహ ప్రతిష్టాపన కల్యాణ బ్రహ్మోత్సవాలు,ఉదయం 11 గంటలకు యాగశాలలో అగ్ని ప్రతిష్టాపన, గణపతి నవగ్రహ రుద్రహోమం 18 అధ్యాయలతో మహా చండీహోమం నిర్వహించనున్నారు. సాయంకాలం భజనలు, తీర్థప్రసాదాల పంపిణీ.. ప్రముఖ ఆధ్యాత్మికవేత్త వద్దిరాజ్ వెంకటేశ్వర్లు దంపతుల సౌజన్యంతో ప్రారంభ పూజ, ఆదివారం మహాశివరాత్రి పర్వదినం మహావైభవంగా నిర్వర్తించడం జరుగుతుందని అధికారులు తెలిపారు.
శివరాత్రి రోజు ఉదయం 3:30 గంటలకు సుప్రభాతసేవ, మంగళవాయిద్య సేవ.. ఉదయం 4 గంటలకు స్వామికి రుద్రాభిషేకం, చండీ హోమం జరుపుతారు. ఉదయం 6 గంటల నుంచి రాత్రి10 గంటల వరకు సామూహిక రుద్రాభిషేకాలు, సాయంత్రం 5.45 నిమిషాలకు రుద్రేశ్వరీ-రుద్రేశ్వర స్వామి కల్యాణోత్సవం.. ఉదయం 8 గంటల నుంచి టీటీడీ సహకారంతో భజనలు, ఆధ్యాత్మిక ప్రసంగాలు ఉంటాయి.. సుధీర్‌రావు శిష్య బృందం, తాడూరి రేణుక బృందాలచే నృత్యప్రదర్శన, శివతత్వంపై ఆధ్యాత్మిక ప్రసంగం గారేపల్లి మహేశ్వరశర్మ ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక ప్రసంగం, బోడిగ లక్ష్మీనారాయణ భాగవత్‌చే హరికథా కాలక్షేపం, రాత్రి 12 గంటలకు లింగోద్భవ కాలపూజ 111 రుద్రాలతోని మహా రుద్రాభిషేకం నిర్వహిస్తారు.
మంగళవారం నాగవెల్లి సదస్యం, బుధవారం మహాఅన్నదానం, 11 మంది వేదపండితుల ఆధ్వర్యంలో లింగోద్భవ కాలపూజ ఉంటుంది. గురువారం క్షేత్రపాలకుడైన ఆంజనేయస్వామికి ఆకు పూజ, చందనోత్సవం ఐదు రోజులపాటు నిర్వహించే మహా రుద్రయాగం పూర్ణాహుతి నిర్వహించనున్నట్లు గంగు ఉపేంద్రశర్మ తెలిపారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో డీసీపీ సరిత, ఏసీపీ నరసింహారావు, ఆర్డీవో రమేష్‌రాథోడ్, ఎమ్మార్వో గుజ్జుల రవీందర్‌రెడ్డి, ఆలయ ఈవో డి.అనిల్‌కుమార్, హనుమకొండ సీఐ మచ్చ శివకుమార్ రుద్రేశ్వర సేవాసమితి సభ్యులు చొల్లేటి కృష్ణమాచారి, పులి రజినీకాంత్, గండ్రాతి రాజు, మామిడాల గణపతి, కట్ల రాజు, ఆలయ ప్రధానార్చకులు గంగు ఉపేంద్రశర్మతో కలిసి భారీకేడ్లు, క్యూలైన్ల ఏర్పాట్లు, చలువ పందిళ్లను పరిశీలించారు. లింగోద్భవ పూజ టికెట్ రూ.12,116, చండీ హోమం రూ.3,116, రూ.1,116 చెల్లించి రశీదు పొంది భక్తులు కల్యాణోత్సవంలో పాల్గొనాలని ఆలయ ఈవో అనిల్‌కుమార్ తెలిపారు.

# సిరిసిల్లలో ఎగిరిన బీఆర్ఎస్ జెండా




**రాజన్న సిరిసిల్ల జిల్లా, ఫిబ్రవరి 13:** సిరిసిల్ల మున్సిపాలిటీని పార్టీ కైవసం చేసుకుంది. ఎక్కువ స్థానాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు గెలుపొందారు. సిరిసిల్ల మున్సిపాలిటీలో మొత్తం 39 వార్డులు ఉండగా.. 27 వార్డులను బీఆర్ఎస్ దక్కించుకుంది. బీజేపీ 5 వార్డుల్లో, కాంగ్రెస్ 6 వార్డుల్లో విజయం సాధించింది. ఇండిపెండెంట్ అభ్యర్థి ఒక వార్డులో గెలుపొందారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ కొనసాగుతోంది.

గెలుపొందిన అభ్యర్థులు...

1వ వార్డు: బీఆర్ఎస్ - బూర బాలరాజు
2వ వార్డు: బీఆర్ఎస్ - వేముల రాములు
3వ వార్డు: బీఆర్ఎస్ - జిందం కళా
4వ వార్డు: కాంగ్రెస్ - లాయక్ సుల్తానా
5వ వార్డు: బీఆర్ఎస్ - దార్నం అరుణ
6వ వార్డు: బీఆర్ఎస్ - దూడం రజని
7వ వార్డు: బీజేపీ - ఎర్రం వెంకట్రాజం
8వ వార్డు: బీఆర్ఎస్ - లింగంపల్లి భాగ్యలక్ష్మి
9వ వార్డు: బీఆర్ఎస్ - దొంతినేని కళ్యాణి
10వ వార్డు: ఇండిపెండెంట్ - బొల్గం వైష్ణవి
11వ వార్డు: బీజేపీ - మామిడాల మహేశ్
12వ వార్డు: బీఆర్ఎస్ - మొగిలి నాగరాజు
13వ వార్డు: బీఆర్ఎస్ - బుర్ర నారాయణ
14వ వార్డు: కాంగ్రెస్ - వెంగళ లీల
15వ వార్డు: బీఆర్ఎస్ - కూర లావణ్య
16వ వార్డు: బీఆర్ఎస్ - గుడ్ల శ్రీనివాస్
17వ వార్డు: బీఆర్ఎస్ - గుండ్లపల్లి నీరజ
18వ వార్డు: బీజేపీ - మేర్గు మంజుల
19వ వార్డు: కాంగ్రెస్ - బొద్దుగా శ్రీనివాస్
20వ వార్డు: బీఆర్ఎస్ - సాగాల హరిప్రసాద
21వ వార్డు: బీఆర్ఎస్ - ఎలుక వెంకటేశం
22వ వార్డు: కాంగ్రెస్ - ఎల్.గంగరాజు
23వ వార్డు: కాంగ్రెస్ - ఆడెపు చంద్రకళ
24వ వార్డు: బీఆర్ఎస్ - బుర్ర మల్లికార్జున్
25వ వార్డు: బీఆర్ఎస్ - బింగి రాంబాబు
26వ వార్డు: బీఆర్ఎస్ - నెల్లుట్ల నరేశ్
28వ వార్డు: బీఆర్ఎస్ - అడిశర్ల రూపా
29వ వార్డు: బీఆర్ఎస్ - గెంట్యాల శ్యామల
30వ వార్డు: బీఆర్ఎస్ - మంచె రేణుక
31వ వార్డు: బీఆర్ఎస్ - పాశికంటి రమ్య
32వ వార్డు: కాంగ్రెస్ - కూరపాటి శ్రీశైలం
33వ వార్డు: బీజేపీ - కొండ వర్షిణి
35వ వార్డు: బీఆర్ఎస్ - బత్తుల రమేశ్
36వ వార్డు: బీఆర్ఎస్ - కల్లూరి రేణుక
37వ వార్డు: బీజేపీ - ఊరగొండ లక్ష్మి
38వ వార్డు: బీఆర్ఎస్ - రిక్కుమల్లె రజిత

# నా భార్య గెలుపు పవన్ కళ్యాణ్‌కు ఇదే నా గిఫ్ట్: నాగేశ్వరరావు



**నల్గొండ, ఫిబ్రవరి 13:** ఉమ్మడి నల్గొండ జిల్లా నేరేడుచర్ల మున్సిపాలిటీ ఎన్నికల్లో 14వ వార్డును జనసేన పార్టీ( సొంతం చేసుకుంది. 60 ఓట్ల మెజార్టీతో జనసేన అభ్యర్థి విజయ లక్ష్మి( గెలుపొందారు. ఆమె విజయంపై భర్త నాగేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఈరోజు తన జీవితంలో మర్చిపోలేని రోజన్నారు. ఈ గెలుపు జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు గిఫ్ట్ అని అన్నారు. జనసేన అడుగులు తెలంగాణలో పడాలన్న జనసేనాని కోరికకు తామిస్తున్న బహుమతి ఇదేనని ఆయన చెప్పుకొచ్చారు.గ్రూప్ 2కు ప్రిపేర్ అవుతున్న తన భార్యను ఒప్పించి మరీ ఎన్నికల్లో నిలబెట్టానని.. తమ కష్టానికి తగిన ప్రతిఫలం దక్కిందన్నారు. తెలంగాణలో జనసేన గెలుపు ఆశ్చర్యంగా ఉన్నప్పటికీ.. దాని వెనక తమ కష్టం ఉందని చెప్పారు. తెలంగాణలో పవన్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నిరంతర పోరాటం చేసినట్లు తెలిపారు. తన భార్యను గెలిపించినందుకు నేరేడుచర్ల ప్రజానీకానికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు నాగేశ్వరరావు. మరోవైపు.. మంచిర్యాల కార్పొరేషన్ 34 డివిజన్ జనసేన అభ్యర్థి సాగర్ కూడా విజయం సాధించారు.

# జనగామ మున్సిపల్‌లో హంగ్ - చైర్మన్ పదవి ఇస్తేనే మద్దతిస్తా : స్వతంత్ర అభ్యర్థి




**జనగామ :** మున్సిపాలిటీ ఫలితాల్లో హైడ్రామా చోటు చేసుకుంది. మొత్తం 30 వార్డుల్లో ప్రధాన పార్టీలు కాంగ్రెస్, బీఆర్?ఎస్? 13 వార్డుల చొప్పున సమానంగా గెలుచుకున్నారు. స్వతంత్రులు 2, ఇతరులు రెండు చొప్పున సత్తా చాటారు. దీంతో స్వతంత్ర అభ్యర్థులను తీసుకువెళ్లేందుకు బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు పోటా పోటీగా మోహరించడంతో ఇరు పక్షాల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. దీంతో ఇరు పక్షాలను పోలీసులు చెదరగొట్టారు. తనకు చైర్మన్ పదవి ఇస్తేనే ఏ పార్టీకైనా మద్దతు తెలుపుతానని స్వతంత్ర అభ్యర్థి మారబోయిన పాండు తెలిపారు.”నలుగురు అభ్యర్థులం స్వతంత్రంగా గెలిచాం కనుక కూర్చొని ఆలోచన చేసి మున్సిపల్ ఛైర్మన్?పై నిర్ణయం తెలియచేస్తాం. క్యాంపు రాజకీయాలంటే ఇక్కడ ఎవరికి మెజార్టీ రాలేదు. ఇప్పుడు ఇండిపెండెంట్లే అత్యంత కీలకం. తుది నిర్ణయం మాదే ఉంటుంది. ఛైర్మన్? పీఠం కచ్చితంగా అడుగుతాం. అందులో తప్పేముంది. ఈరోజు మున్సిపల్? ఎన్నికల్లో నన్ను గెలిపించిన నా వార్డు ప్రజలందరికీ పాదాభివందనాలు. నేను అధికార పార్టీకి ప్రతిపక్ష పార్టీలకు గుణపాఠం చెప్పి ప్రజలు నాకు ఈ విజయాన్ని అందించారు. వారికి ఏవైతే హామీలు ఇచ్చానో అవి నెరవేర్చుతూ ఇంకా ముందుకు సాగుతాననే విశ్వాసం ఉంది” -మారబోయిన రవి, మున్సిపల్? ఎన్నికల్లో గెలిచిన స్వతంత్ర అభ్యర్థి

# వడ్డేపల్లిలో ఫార్వర్డ్ బ్లాక్ - నేరేడుచర్లలో జనసేన జయకేతనం

**వడ్డేపల్లి :** తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు కొనసాగుతోంది. జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మున్సిపాలిటీలో ఫార్వర్డ్ బ్లాక్ విజయం సాధించింది. మొత్తం పది వార్డుల్లో 8 చోట్ల ఫార్వర్డ్ బ్లాక్ తరఫున బరిలోకి దిగిన అభ్యర్థులు జయకేతనం ఎగురవేశారు. కాంగ్రెస్ పార్టీ, బీఆర్ఎస్ పార్టీ ఒక్కో స్థానాన్ని గెలుచుకున్నాయి.జనసేన పార్టీ గెలుపు : సూర్యాపేట జిల్లా నేరేడుచర్లలో జనసేన పార్టీ అభ్యర్థి జయకేతనం ఎగురవేశారు. మొత్తం 15 స్థానాలకు గానూ 9 వార్డుల్లో కాంగ్రెస్, 5 వార్డుల్లో బీఆర్ఎస్ విజయం సాదించగా, ఒక వార్డును జనసేన పార్టీ దక్కించుకుంది.

ట్రాన్స్‌జెండర్ విజయం : మరోవైపు నల్గొండ జిల్లా చిట్యాలలో ఆసక్తికరమైన ఫలితం వచ్చింది. సమాజంలో కాస్త చిన్నచూపునకు గురయ్యే ట్రాన్స్‌జెండర్ల నుంచి ఓ అభ్యర్థి మున్సిపల్ పోరులో తలపడి గెలిచారు. చిట్యాల మున్సిపాలిటిలోని ఒకటో వార్డులో స్వతంత్ర అభ్యర్థిగా నిలిచిన సుధాకర్ అలియాస్ కావేరి విజయం సాధించారు. స్వతంత్ర అభ్యర్థి కావేరి 101 ఓట్లతో గెలుపొందారు. తనపై నమ్మకం ఉంచిన గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపిన కావేరి ప్రజాసమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.“నాకు మాటల్లో చెప్పలేనంత ఆనందంగా ఉంది. మా ఊరి ప్రజలు నాపై నమ్మకం ఉంచి గెలిపించినందుకు సంతోషంగా ఉన్నాను. నేను ఎప్పటికీ వాళ్లకు రుణపడి ఉం టాను. వాళ్లకు ఎటువంటి సమస్య వచ్చిన ముందుండి ఆ సమ స్యను పరిష్కరిస్తాను. నన్ను 101 ఓట్ల మెజార్టీతో గెలిపించిన ఒకటో వార్డు ప్రజలందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ”- సుధాకర్ అలియాస్ కావేరి, విజయం సాధించిన ట్రాన్స్‌జెం డర్‌మధిరలో ఖాతా తెరిచిన టీడీపీ : ఖమ్మం జిల్లా మధిర 10వ వార్డులో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బోడేపూడి రేవతి విజయం సాధించారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పెదపూడి సుధాకర్‌పై ఆమె విజయం సాధించారు.రామాయంపేటలో భార్యాభర్తల గెలుపు : సంగారెడ్డి జిల్లా రామాయంపేట మున్సిపాలిటీ 24, 26 వార్డుల నుంచి పోటీ చేసిన భార్యాభర్తలైన కాంగ్రెస్ అభ్యర్థులు విజయకేతనం ఎగురవేశారు.



# బీఆర్ఎస్ గెలిచినా కాంగ్రెస్ అభ్యర్థికి గెలుపు పత్రం నల్లగొండలో ఉద్రిక్తత

**నల్లగొండ :** నల్లగొండ కౌంటింగ్ కేంద్రం వద్ద ఉద్రిక్తత పరిస్థితి నెలకొన్నది. 14వ వార్డులో బీఆరెస్ అభ్యర్థి గెలిచినా కాంగ్రెస్ అభ్యర్థి గెలిచినట్లుగా అధికారులు ధ్రువీకరణ పత్రం ఇచ్చారు. దాంతో మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకుని బీఆర్ఎస్ కార్యకర్తలు భారీ సంఖ్యలో కౌంటింగ్ కేంద్రం వద్దకు చేరుకున్నారు.మాజీ ఎమ్మెల్యే కంచర్ల కౌంటింగ్ కేంద్రంలోకి వెళ్లేందుకు ప్రయత్నించారు. కానీ పోలీసులు అడ్డుకున్నారు. దాంతో పోలీసులను తీరును నిరసిస్తూ బీఆర్ఎస్ కార్యకర్తలు నినాదాలు చేశారు. ఈ క్రమంలో పోలీసులకు, బీఆర్ఎస్ కార్యకర్తలకు మధ్య తోపులాట జరిగింది. చివరికి నిరసనకారులను చెదరగొట్టేందుక పోలీసులు లాఠీ ఛార్జ్ చేశారు.



## క్యాంపు రాజకీయాలు షురూ !

# అభ్యర్థులకు ఎస్ఈసీ హెచ్చరికలు జారీ

పురపోరులో క్యాంపు రాజకీయాలపై రాష్ట్ర ఎన్నికల సంఘం అప్రమత్తమైంది. కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లు, జిల్లాల ఎన్నికల అధికారులకు ఎస్ఈసీ మార్గదర్శకాలు జారీ చేసింది. ఈ నెల 16న ఛైర్‌పర్సన్లు, మేయర్ల ఎన్నిక పూర్తయ్యే ఎన్నికల కోడ్ అమల్లోనే ఉంటుందని తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. ముగ్గురికి మించి కలిసి ఉండరాదని, ఎన్నికల కోడ్‌కు విరుద్ధంగా బస్సుల్లో వెళ్లరాదని తెలిపింది. ఎన్నికైన కౌన్సిలర్లు, కార్పొరేటర్లు ఎన్నికల నియమావళికి కట్టుబడి ఉంటామని డిక్లరేషన్ ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసింది.ఇండిపెండెంట్లకు, ఇతర పార్టీల అభ్యర్థులకు గాలం : తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు కొనసాగుతోంది. ఫలితాలు వెలువడుతున్నాయి. దీంతో మున్సిపల్ ఎన్నికల్లో క్యాంపు రాజకీయాలపై రాష్ట్ర ఎన్నికల సంఘం అప్రమత్తమైంది. ఎన్నికైన కౌన్సిలర్లు, కార్పొరేటర్లు ఈ నెల 16వ తేదీ ఉదయం 11 గంటలకు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. అదే రోజు మధ్యాహ్నం 12.30 గంటలకు మున్సిపాల్టీల్లో ఛైర్‌పర్సన్, వైస్ ఛైర్‌పర్సన్, కార్పొరేషన్లలో మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నిక జరగనుంది. దీంతో క్యాంపు రాజకీయాలు జోరుగా సాగుతున్నాయి. విజేతలను ఆయా పార్టీలు వివిధ ప్రాంతాలకు తరలిస్తున్నారు. కౌన్సిలర్లు, కార్పొరేటర్లు చేజారకుండా రాజకీయ పార్టీలు జాగ్రత్త పడుతున్నాయి. పలు చోట్ల ఇండిపెండెంట్లకు, ఇతర పార్టీల అభ్యర్థులకు గాలం వేస్తున్నారు.విజేతలు డిక్లరేషన్ ఇవ్వాలి : ఈ పరిస్థితులపై అప్రమత్తమైన తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లు, జిల్లాల ఎన్నికల అధికారులకు మార్గదర్శకాలు జారీ చేసింది. నిఘా, తనిఖీల బృందాలను మరింత అప్రమత్తం చేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ నెల 16న ఛైర్‌పర్సన్లు, మేయర్ల ఎన్నికలు ముగిసే వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుందని ఎస్ఈసీ స్పష్టం చేసింది. ఎన్నిక ధ్రువపత్రం స్వయంగా విజేతలకే అందచేయాలని తెలిపింది. ఎన్నికల కోడ్‌కు కట్టుబడి ఉంటామని విజేతలు డిక్లరేషన్ ఇవ్వాలని ఆదేశించింది. డిక్లరేషన్ నమూనాను ఎన్నికల అధికారులకు ఎస్ఈసీ పంపించిందికోడ్ ఉల్లంఘిస్తే విజేతలపై చర్యలు : బీఎన్ఎస్ఎస్ 163 సెక్షన్ అమలులో ఉంటుందని ముగ్గురికి మించి గుంపుగా ఉండరాదని రాష్ట్ర ఎన్నికల సంఘం తెలిపింది. ముందస్తు అనుమతి లేకుండా ఎన్నికల కోడ్ ఉల్లంఘించేలా ప్రైవేట్, టూరిస్టు బస్సుల్లో వెళ్లవద్దని పేర్కొంది. ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన విజేతలు, పార్టీలకు వెంటనే నోటీసు ఇవ్వాలని జిల్లాల అధికారులను ఎస్ఈసీ ఆదేశించింది. కోడ్ ఉల్లంఘిస్తే డిక్లరేషన్, ఎన్నికల నిబంధనల మేరకు విజేతలపై చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. నివేదికలు పంపించాలని ఎస్ఈసీ తెలిపింది.




# మంచిర్యాల కార్పొరేషన్ కాంగ్రెస్ కైవసం

**మంచిర్యాల :** తెలంగాణలోని 7 కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీ ఎన్నికల ఓట్ల లెక్కింపు కొనసాగుతోంది. అత్యధిక కార్పొరేషన్లు, మున్సిపాలిటీలను హస్తగతం చేసుకునే దిశగా అధికార కాంగ్రెస్ పార్టీ దూసుకుపోతోంది. మధ్యాహ్నం 3.30 గంటల వరకు వెలువడిన ఫలితాలను పరిగణలోకి తీసుకుంటే కాంగ్రెస్ అత్యధిక కార్పొరేషన్ల ను హస్తగతం చేసుకునే అవకాశముంది. మంచిర్యాల కార్పొరేషన్‌ను కాంగ్రెస్ కైవసం చేసుకుంది. మంచిర్యాలతో పాటు నల్గొండ, మహబూబ్ నగర్, రామగుండం కార్పొరేషన్లలోనూ కాంగ్రెస్ హవా కొనసాగుతోంది. మంచిర్యాలలోని మొత్తం 60 డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ ఏకంగా 44 డివిజన్లను కైవసం చేసుకుంది. బీఆర్ఎస్ 08, బీజేపీ 04 స్థానాలకు పరిమితం కాగా.. ఇతరులు 04 డివిజన్‌ను సొంతం చేసుకున్నారు.మరో మూడు కార్పొరేషన్లలో ఇలా.నల్గొండ కార్పొరేషన్‌లో 48 డివిజన్లలో 45 డివిజన్ల ఫలితాలు వెలువగా.. కాంగ్రెస్ 26 చోట్ల విజయం సాధించింది. బీఆర్ఎస్ 8, బీజేపీ 4 స్థానాలకు పరిమితమయ్యింది. 7 స్థానాల్లో ఇతరులు గెలుపొందారు.మహబూబ్‌నగర్‌లోని 60 డివిజన్లలో 22 డివిజన్ల ఫలితాలు వెలువడగా.. కాంగ్రెస్ పార్టీ 12 స్థానాలను హస్తగతం చేసుకుంది. బీఆర్ఎస్, బీజేపీ తలా 4 డివిజన్లు సొంతం చేసుకున్నాయి. ఇతరులు 2 డివిజన్లు సాధించారు.రామగుండంలోని మొత్తం 60 డివిజన్లలో 53 డివిజన్ల ఫలితాలు వెలువడ్డాయి. కాంగ్రెస్ 35 చోట్ల గెలుపొంది స్పష్టమైన మెజార్టీని సాధించింది. బీఆర్ఎస్ 13, బీజేపీ 1, ఇతరులు 4 స్థానాలు సొంతం చేసుకున్నారు.



# సేవాతీర్థ్‌ను ప్రారంభించిన ప్రధాని మోదీ- స్వాతంత్ర్యానంతరం తొలిసారిగా కొత్త భవనంలోకి పీఎంఓ

**న్యూఢిల్లీ:** దేశ పరిపాలన కార్యక్రమాలకు కేంద్రంగా మారనున్న సేవాతీర్థ్ భవన సముదాయాన్ని ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. దీంతో పాటు పలు కీలక మంత్రిత్వ శాఖలకు సంబంధించిన కర్తవ్య భవన్ 1, 2 లను ప్రధాని మోదీ అధికారికంగా ప్రారంబి.ంచారు. ఈ సముదాయంలో పీఎంవో కార్యాలయం సహా క్యాబినెట్ సెక్రటేరియట్, జాతీయ భద్రతా మండలి కార్యాలయం పనిచేయనున్నాయి.పలు కీలక నిర్ణయాలకు సంబంధించిన ఫైళ్లపై సంతకాలుసేవాతీర్థ భవనంపై పౌరులందరూ దేవుడితో సమానమనే అర్థ వచ్చేలా నాగరికో దేవ భవ వాఖ్యాన్ని అని చెక్కారు. ఈ కార్యక్రమంలో ప్రధాని మోదీతో పాటు కేంద్ర గృహ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహల్ లాల్, కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్?తో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. అనంతరం మహిళలు, యువత కోసం తీసుకున్న పలు కీలక నిర్ణయాలకు సంబంధించిన ఫైళ్లపై సంతకాలు చేశారు. ముఖ్యంగా లక్?పతి దీదీ పథకంలో లబ్ధిదారుల సంఖ్యను ఆరు కోట్లకు పెంచడమే లక్ష్యంగా పీఎం రహత్? పథకంపై సంతకం చేశారు. దీంతో పాటు వ్యవసాయ మౌలిక సదుపాయల నిధిని రూ. 2లక్షల కోట్లకు పెంచే ఫైల్?పై కూడా సంతకం చేశారు.స్వాతంత్ర్యానంతరం తొలిసారిగా క్తో భవనంలోకి పీఎంఓ కార్యాలయంఇప్పటి వరకూ కీలక నిర్ణయాలకు వేదికగా ఉన్న సౌత్‌బ్లాక్ నుంచి ప్రధాని కార్యాలయం సేవాతీర్థ్‌కు మారింది. దీంతో పాటు వివిధ ప్రాంతాల్లో ఉన్న ఇతర కార్యాలయాలను ఇక్కడికి మార్చారు. కాగా, స్వాతంత్ర్యానంతరం తొలిసారిగా




పీఎంఓ కార్యాలయం కొత్త భవనంలోకి మారడం విశేషం. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని రూ. 100 ప్రత్యేక నాణెన్ని విడుదల చేశారు ప్రధానమంత్రి మోదీ. 2014లో ప్రధాని మోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి వలసవాద చిహ్నాలను తొలగింపునకు చర్యలు తీసుకుంటుందని అధికారులు వెల్లడించారు.సెంట్రల్ విస్టా ప్రాజెక్టులో భాగంగా ఆధునిక భవనాలుప్రస్తుతం ఉన్న పలు మంత్రిత్వ శాఖల భవనాలు, కార్యాలయాలు పాతవి కావడంతో రోజువారీ కార్యకలాపాలకు ఇబ్బందిగా మారుతోంది. ఈక్రమంలోనే సెంట్రల్ విస్టా ప్రాజెక్టులో భాగంగా అత్యాధునిక వసతులతో కొత్త భవనాల నిర్మాణాన్ని చేపట్టారు. భవన సముదాయంలోని కర్తవ్య భవన్-1, 2లలో ఆర్థిక, రక్షణ, వైద్య, ఆరోగ్య, న్యాయ సహా పలు కీలక సాగించనున్నాయి. అత్యాధునిక సౌకర్యాలు, పటిష్ఠ భద్రత, పర్యవరణహితంగా అన్ని శాఖలను ఏకీకృతం చేస్తూ ఈ పరిపాలన భవనాల సముదాయాన్ని కేంద్రం నిర్మించింది. "ఈ ప్రారంభోత్సవం భారతదేశ పరిపాలనా పాలన నిర్మాణంలో ఒక మైలురాయిని సూచిస్తుంది. ఆధునిక, సమర్థవంతమైన, అందుబాటులో ఉండే పౌర-కేంద్రీకృత పాలనా వ్యవస్థను నిర్మించాలనే ప్రధానమంత్రి నిబద్ధతను ఇది ప్రతిబింబిస్తుంది" అని ౹ామీా గురువారం ఒక ప్రకటన తెలిపింది.వలసవాదానికి చిహ్నాలుగా ఉన్న పేర్లను తొలగింపుఇప్పటికే ప్రధానమంత్రి కార్యాలయాన్ని (౹ామీా) సేవాతీర్థ్‌గా మార్చింది. అటు రాజ్‌భవన్ పేరుతో కొనసాగుతోన్న గవర్నర్ల అధికారిక నివాసాలను లోక్‌భవన్‌గా మార్చాలని కేంద్రం ప్రభుత్వం సూచించింది. ఈ క్రమంలోనే అన్ని రాష్ట్రాల గవర్నర్లు తమ బంగ్లాలను లోక్‌భవన్‌గా మార్చారు. వలసవాదానికి చిహ్నాలుగా ఉన్న పేర్లను తొలగించి చెబుతున్నారు. అంతకుముందు రాష్ట్రపతి భవన్ నుంచి ఇండియా గేట్ వరకు విస్తరించిన రాజ్‌పథ్ పేరును కర్తవ్యపథ్‌గా మార్చింది కేంద్ర. మొదటగా బ్రిటిష్ పాలనలో రాజ్‌పథ్‌ను కింగ్స్‌వే అని పిలిచేవారు. రేస్? కోర్స్? రోడ్?ను కూడా లోక్?కల్యాణ్? మార్గ్?గా మార్చారు. అయితే, వలసవాద ఆలోచన తీరును ప్రతిబింబించే గుర్తులను చెరిపివేయాల్సిన అవసరం ఉందని ప్రధాని, ఈ నిర్ణయం తీసుకున్నారు.

# బంగ్లా ఎన్నికల్లో ఢాకా నుంచి హిందూ అభ్యర్థి ఘన విజయం



**ఢాకా:** బంగ్లాదేశ్ పార్లమెంటు ఎన్నికల్లో తారిఖ్ రెహ్మాన్ సారథ్యంలోని బంగ్లాదేశ్ నేషలిస్టు పార్టీ అఖండ విజయం సాధించి ంది. 299 పార్లమెంటు స్థానాలకు గాను 212 స్థానాల్లో గెలుపు సాధించింది. బీఎన్‌పీ నేత తారిఖ్ అన్వర్ ప్రధానమంత్రిగా కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయి. బీఎన్‌పీ నుంచి హిందూ అభ్యర్థిగా ఢాకా-3 నుంచి పోటీ చేసిన గయేశ్వర్ చంద్ర రాయ్ ఈ ఎన్నికల్లో తన సమీప జమాతే-ఇ-ఇస్లామీ అభ్యర్థి మహమ్మద్ షహినూర్ ఇస్లాంపై విజయం సాధించారు. చంద్ర రాయ్ 98,785 ఓట్లు గెలుచుకోగా, ఇస్లాంకు 82,232 ఓట్లు వచ్చాయి. ఇటీవల బంగ్లాదేశ్‌లో మైనారిటీ హిందువులపై అమానుష దాడులు, హత్యల పరంపర ఆందోళన కలిగిస్తున్న నేపథ్యంలో చంద్ర రాయ్ గెలుపు ప్రాధాన్యతను సంతరించుకుంది.ఎవరీ గయేశ్వర్ చంద్రరాయ్?గయేశ్వర్ చంద్రరాయ్ 1951 నవంబర్ 1న ఢాకాలోని కెరానిగంజ్‌లో జన్మించారు. 1990 దశకంలో బీఎన్‌పీ ప్రభుత్వంలో పర్యావరణం, అడవులు, మత్స్యశాఖ సహాయ మంత్రిగా పనిచేశారు. బీఎన్‌పీతో కుటుంబ సంబంధాలు కూడా ఉన్నాయి. ఆయన కుమారుడు అమితవ్ రాయ్.. బీఎన్‌పీ నేత నితాయ్ రాయ్ చౌదరి కుమార్తె నిపుణ్ రాయ్ చౌదరిని వివాహం చేసుకున్నారు.యూనస్ పాలనకు తెరకాగా, బంగ్లాదేశ్‌లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి 150 మంది సభ్యుల సంఖ్యాబలం ఉండాలి. తాజా ఫలితాల్లో 212 స్థానాల్లో విజయం సాధించినట్టు బీఎన్‌పీ ప్రకటించింది. జమాతే-ఇ-ఇస్లామీ 70 సీట్లకే పరిమితమై ఓటమిని అంగీకరించింది. మొహమ్మద్ యూనస్ నేతృత్వంలోని 18 నెలల తాత్కాలిక ప్రభుత్వాన్ని తెరపడి ప్రజాస్వామ్య ప్రభుత్వం ఏర్పాటు కానుండటంతో ఇటీవల కాలంలో దెబ్బతిన్న భారత్-బంగ్లా మైత్రీ సంబంధాలు తిరిగి పట్టాలమీదకు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# ఎవరైనా డబ్బు ఇస్తే తీసుకోండి- కానీ ఓటు మాత్రం మాకే వేయండి

**తమిళనాడు :** టీవీకే పార్టీ అధినేత విజయ్ మరోసారి అధికార పార్టీ డీఎం కేపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. సేలంలో నిర్వహిం చిన భారీ బహిరంగ సభలో మాట్లాడిన ఆయన, రాష్ట్రంలోని టీవీకే పార్టీనే ప్రజలకు నిజమైన ప్రత్యామ్నాయమని పేర్కొన్నారు. ప్రస్తు తం ఉన్న డీఎంకే ప్రభుత్వం పూర్తిగా అదుపు తప్పిందని ఆరోపిం చారు. మహిళల భద్రత విషయంలో ప్రభుత్వం విఫలమైందని, రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించా యని విజయ్ మండిపడ్డారు. డీజీపీ నియామకం కూడా సరిగా చేయలేని పరిస్థితి ఉందని విమర్శించారు.ప్రజలను తప్పుదారి పట్టిస్తున్న స్టాలిన్!ఐదేళ్లు అధికారంలో ఉన్న తర్వాత ప్రజలను మీ కలలు చెప్పండని అడగడం ఏమిటని డీఎంకేపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. సానిటరీ వర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బంది సహా అనేక వర్గాలు నిరసనలు చేస్తున్నప్పుడు ప్రభుత్వం ప్రజలు సంతోషంగా ఉన్నారని ఎలా చెబుతుందని ప్రశ్నించారు. ప్రజల సమస్యలను పట్టించుకోని ప్రభుత్వం ప్రజావ్యతిరేకమని వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని ఆరోపిం చారు.టీవీకే ప్రజల బలం మీదే ముందుకు సాగుతుం దంటూ!టీవీకే పార్టీ 100 శాతం స్వచ్ఛమైన శక్తి అని, అధికారం లోకి వచ్చి మంచి పాలన అందిస్తామని హామీ ఇచ్చారు. అధికార యంత్రాంగం సహకారంతో పారదర్శక పాలన అందిస్తానని స్పష్టం చేశారు. "మాకు దోచుకునే అనుభవం లేదు" అంటూ ప్రత్యర్థుల విమర్శలకు కౌంటర్ ఇచ్చారు. డీఎంకే, ఏఐఏడీఎంకే లాంటి పార్టీలు మిత్రపక్షాలపై ఆధారపడుతున్నాయని, కానీ టీవీకే ప్రజల బలం మీదే ముందుకు సాగుతుందని తెలిపారు.



తాము ఎవరిపైనా వ్యక్తిగత విద్వేషం పెట్టుకోమని, ప్రజల కోసమే రాజకీయాల్లోకి వచ్చానని చెప్పారు.తమిళనాడులో అధికార మార్పు ఖాయంఓటర్లను ఉద్దేశించి మాట్లాడిన విజయ్, "ఎవరై డబ్బు ఇస్తే తీసుకోండి, అది మీదే, కానీ ఓటు మాత్రం టీవీకే గుర్తు విజల్?కే వేయండి" అంటూ పిలుపునిచ్చారు. ఇకపై తమిళనాడులో డబ్బుకు ఓట్లు కొనడం జరగదని ధీమా వ్యక్తం చేశారు. "ఫ్యాన్స్, ప్రజల కోసం రాజకీయాల్లోకి రావడం తప్పేనా?" అని ప్రశ్నించిన ఆయన, తనపై వచ్చే విమర్శలను తిప్పికొట్టారు. తమిళనాడు తన తల్లి భూమి, ఎనిమిది కోట్ల ప్రజలు తన కుటుంబమని భావోద్వేగంగా పేర్కొన్నారు. సేలం సభతో టీవీకే శక్తి ప్రజలకు తెలిసిందని, త్వరలోనే అధికార మార్పు ఖాయమని విజయ్ విశ్వాసం వ్యక్తం చేశారు.స్టాలిన్?ను ప్రశ్నించిన విజయ్మరోవైపు, కళైంజర్ మహిళా హక్కుల పథకం హక్కుల పథకం కింద ముందస్తు జమతోపాటు స్టాలిన్ రూ. 2,000 వేసవి ప్రత్యేక ప్యాకేజీ ప్రకటనపై విజయ్ స్పందించరు. మహిళల్లో తన పార్టీకి పెరుగుతున్న మద్దతు కారణంగానే స్టాలిన్ ఆ నిర్ణయం తీసుకున్నారని వ్యాఖ్యానించారు. సాధారణంగా ప్రతి నెల 15వ తేదీన జమ అయ్యే గ్రాంట్‌ను 13వ తేదీన ఎందుకు ప్రకటించి జమ చేస్తారని, అకస్మాత్తుగా సమ్మర్ స్పెషల్ ప్యాకేజీ ఎందుకు ప్రవేశపెట్టారని అడిగారు."కొత్త సమ్మర్ ప్రత్యేక ప్యాకేజీ రూ. 2000 అని అకస్మాత్తుగా ఎలా ప్రకటించారు? ఈ సంవత్సరం మాత్రమే వేసవి వస్తుందా ఏమిటి? సాధారణంగా ప్రతి నెల 15వ తేదీన జమ అయ్యే మహిళల హక్కుల మొత్తాన్ని, ఈరోజు ప్రత్యేకంగా 13వ తేదీన ఎందుకు జమ చేసి ప్రకటిస్తున్నారు?" అని ఆయన ప్రశ్నించారు. ఆ ప్రకటన వెనుక అసలు కారణం తన పార్టీకి పెరుగుతున్న ప్రజా స్పందన, ముఖ్యంగా మహిళల్లో ఉన్న ఆదరణ అని విజయ్ ఆరోపించారు.టీవీకేలో మహిళల్లో ఉన్న మద్దతు డీఎంకేలో భయాన్ని సృష్టించాయని విజయ్ పేర్కొన్నారు. "విజిల్ గుర్తుకు మహిళలు పెద్ద ఎత్తున చప్పట్లు కొట్టడం వల్ల భయం కలిగినట్లు ఉంది. వారిలో భయాన్ని నింపడమే మన గొప్ప విజయం. అంతేనా? బలవంతం వల్ల వారిని మంచి చేసేలా చేసే శక్తిమంతమైన రాజకీయ శక్తి కూడా మనమే. అంతేనా?" అని ఆయన ప్రశ్నించారు. డీఎంకేకు టీవీకే ప్రధాన ప్రత్యర్థిగా అవతరించిందని, ప్రభుత్వాన్ని చర్య తీసుకునేలా బలవంతం చేయగల ప్రజాశక్తి తన పార్టీ అని చెప్పారు.

# ఐదుగురిపైకి కారు దూకించిన విద్యార్థి.. ఆరేళ్ల బాలుడు మృతి



**లక్నో:** ఫేర్‌వెల్ పార్టీ నుంచి ఇంటికి తిరిగి వెళ్తున్న విద్యార్థి కారుపై నియంత్రణ కోల్పోయాడు. ఐదుగురు వ్యక్తులపైకి కారును దూకించాడు. ఈ సంఘటనలో ఆరేళ్ల బాలుడు మరణించాడు. ప్రమాదం తర్వాత కారు వదిలేసి పారిపోయిన ఆ విద్యార్థిని పోలీసులు అరెస్ట్ చేశారు. తీ) ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలో ఈ సంఘటన జరిగింది. 21 ఏళ్ల గౌరవ్ సింగ్ 12వ తరగతి చదువుతున్నాడు. గురువారం సాయంత్రం ఫేర్‌వెల్ పార్టీ తర్వాత కారులో ఇంటికి బయలుదేరాడు.కాగా, వేగంగా దూసుకెళ్లిన ఆ కారు రోడ్డు పక్కన ఆగి ఉన్న బైక్‌ను ఢీకొట్టింది. దీంతో దానిపై ఉన్న వ్యక్తి కిందపడి గాయపడ్డాడు. అయితే బైక్‌ను ఢీకొట్టిన తర్వాత ఆ కారు అదుపుతప్పింది. రోడ్డు పక్కగా నిల్చొని ఉన్న ఒక కుటుంబంపైకి దూసుకెళ్లింది. ఆ తర్వాత ఈ-ఆటో, ఆటోను ఆ కారు ఢీకొట్టింది. అదుపు తప్పిన కారు రోడ్డు పక్కన పల్టీలు కొట్టింది. విద్యార్థి గౌరవ్ సింగ్, అతడి స్నేహితుడు కారు నుంచి దిగి అక్కడి నుంచి పారిపోయారు.మరోవైపు కారు దూసుకెళ్లడంతో ఆ కుటుంబానికి చెందిన అర్మాన్, సాధనా పటేల్, ఆమె తల్లి మీనా దేవి గాయపడ్డారు. సాధన ఆరేళ్ల కుమారుడు దీక్షాంత్‌ను ఆసుపత్రికి తరలించగా అప్పటికే మరణించినట్లు డాక్టర్లు తెలిపారు. ఈ-ఆటో డ్రైవర్ అవధ్ బిహారీ కూడా గాయపడ్డాడు.కాగా, పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలించారు. ప్రమాదానికి గురైన ఆ కారును స్వాధీనం చేసుకున్నారు. విద్యార్థి గౌరవ్ సింగ్‌ను అరెస్ట్ చేశారు. బాధిత కుటుంబాల ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్ అధికారి తెలిపారు. అయితే బైక్, జనంపైకి కారు దూసుకెళ్లిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

# 'పెద్ద అబద్ధాల కోరు- ఎప్పుడూ దేశ వ్యతిరేక వ్యాఖ్యలే'- రాహుల్‌పై కేంద్రమంత్రులు ఫైర్

**న్యూఢిల్లీ:** భారత్-- అమెరికా మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందం దేశ రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. ప్రధాని నరేంద్ర మోదీ రైతు వ్యతిరేకి అని, ఆ ఒప్పందం ద్వారా దేశ ప్రయోజనాలను అమెరికాకు అప్పగిస్తున్నారని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలను కేంద్ర మంత్రులు ఘాటుగా ఖండించారు. రైతులను తప్పుదారి పట్టించే ప్రయత్నమేనని మండిపడ్డారు.డొనాల్డ్ ట్ప ప్రభావంతోనే ఒప్పందమా?రాహుల్ విడుదల చేసిన వీడియో సందేశంలో వాణిజ్య ఒప్పందం వల్ల దేశీయ రైతులు నష్టపోతారని, విదేశీ కంపెనీలకు లాభం చేకూరుతుందని ఆరోపించారు. ప్రధాని మోదీ రైతుల కంటే అమెరికా ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇస్తున్నారని విమర్శించారు. అంతే కాకుండా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రభావంతోనే ఈ ఒప్పందం కుదిరిందని పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమయ్యాయి.రాహుల్ గాంధీ అబద్ధాల కోరు: పీయూష్ గోయల్?ఈ ఆరోపణలకు కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ కౌంటర్ ఇచ్చారు. ఎక్స్ వేదికగా వీడియో విడుదల చేసిన ఆయన, రాహుల్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు. "రాహుల్ గాంధీ అబద్ధాల కోరు. నిరాధార ఆరోపణలు చేయడంలో అన్ని హద్దులు దాటారు. రైతులను రెచ్చగొట్టేలా నకిలీ కథనాలు ప్రచారం చేస్తున్నారు" అని



ఆరోపించారు. దేశాన్ని బలంగా, సంపన్నంగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం పని చేస్తోందని, ఇలాంటి తప్పుడు ప్రచారాలతో ప్రజలను మభ్యపెట్టడం సరికాదని అన్నారు.రైతుల ప్రయోజనాలకు ఎలాంటి నష్టం జరగదు!ఈ ఒప్పందంలో రైతుల ప్రయోజనాలకు ఎలాంటి నష్టం జరగదని గోయల్ స్పష్టం చేశారు. గోధుమలు, బియ్యం, మిల్లెట్లు, సోయాబీన్, మొక్కజొన్న, మసాలాలు, ఆలుగడ్డలు వంటి ప్రధాన పంటలకు పూర్తి రక్షణ కల్పించామని తెలిపారు. ఆపిల్ వంటి పండ్ల ఉత్పత్తిదారుల ప్రయోజనాలను కూడా కాపాడినట్లు చెప్పారు. పాల ఉత్పత్తులు, కోళ్ల ఉత్పత్తుల విషయంలో భారత మార్కెట్‌ను విదేశాలకు తెరవలేదని పేర్కొన్నారు.అలాగే ఈ ఒప్పందం వల్ల భారత ఉత్పత్తులకు అమెరికాలో కొత్త మార్కెట్లు లభిస్తాయని కేంద్రం చెబుతోంది. బాస్మతి బియ్యం, పండ్లు, మసాలాలు, టీ, సముద్ర ఉత్పత్తుల ఎగుమతులు పెరిగి రైతుల ఆదాయం గణనీయంగా పెరుగుతుందని గోయల్ వివరించారు. కాటన్ టెక్స్‌టైల్ రంగానికి భారీ అవకాశాలు రావడంతో పత్తి రైతులకు కూడా లాభం చేకూరుతుందని తెలిపారు.ఎప్పుడూ దేశ వ్యతిరేక వ్యాఖ్యలేఇక వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కూడా రాహుల్ వ్యాఖ్యలను తీవ్రంగా తప్పుబట్టారు. "రాహుల్‌కు రైతుల సంక్షేమంతో సంబంధం లేదు. రైతులు సాధికారత సాధించడం ఆయనకు ఇష్టం లేదు. ఎప్పుడూ దేశ వ్యతిరేక వ్యాఖ్యలే చేస్తుంటారు" అంటూ విమర్శించారు. మోదీ సర్కార్ తీసుకున్న ప్రతి నిర్ణయం రైతుల హితం కోసమేనని, పలు పథకాల దావారి జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయని అన్నారు.

# బీఎన్‌పీ నేత తారిక్ రెహ్మాన్‌కు కంగ్రాట్స్ చెప్పిన ప్రధాని మోదీ



**న్యూఢిల్లీ:** బంగ్లాదేశ్ పార్లమెంటరీ ఎన్నికల్లో బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ విజయం సాధించింది. ఈ నేపథ్యంలో ఆ పార్టీ నేత తారిక్ రెహ్మాన్‌కు గ్రీటింగ్స్ తెలిపారు ప్రధాని మోదీ(౹ావీ వీశీఁఱ). అభివృద్ధి లక్ష్యాలను అందుకునేందుకు తారిక్‌తో కలిసి పనిచేసేందుకు ఆసక్తిగా ఉన్నట్లు ప్రధాని తన మెసేజ్‌లో తెలిపారు. బీఎన్‌పీ పార్టీని పార్లమెంట్ ఎన్నికల్లో విజయం దిశగా తీసుకెళ్లిన తారిక్ రెహ్మాన్‌కు కంగ్రాట్స్ చెబుతున్నట్లు మోదీ తన ఎక్స్ అకౌంట్‌లో తెలిపారు. తారిక్ గెలుపు దేశ ప్రజల్లో ఆయన పట్ల ఉన్న విశ్వాసాన్ని చూపుతుందని మోదీ తన సందేశంలో వెల్లడించారు.ప్రజాస్వామ్య, ప్రగతిశీల దిశగా వెళ్తున్న బంగ్లాదేశ్‌కు తమ మద్దతు ఉంటుందని భారత్ పేర్కొన్నారు. బంధాలను బలోపేతం చేసేందుకు కలిసి పనిచేయనున్నట్లు మోదీ తెలిపారు. బంగ్లాదేశ్‌లో జరిగిన ఎన్నికల్లో తాజా సమాచారం ప్రకారం బీఎన్‌పీ పార్టీ 212 నియోజకవర్గాల్లో విజయం దిశగా వెళ్తున్నది. జమాతే ఏ ఇస్లామీ నేతృత్వంలోని కూటమి 70 స్థానాల్లో విక్టరీ కొట్టనున్నట్లు అనధికార ఫలితాల ద్వారా తెలుస్తోంది.

# రాహుల్ గాంధీ పదవికి ముప్పు లోక్‌సభ నుంచి ఎంపీని ఎలా బహిష్కరిస్తారు చట్టం ఏం చెబుతోంది

**న్యూఢిల్లీ:**భారత రాజకీయాల్లో మరోసారి 'బహిష్కరణ' రాజకీయం వేడెక్కుతోంది. భారత్-అమెరికా వాణిజ్య ఒప్పంద ంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణించిన బీజేపీ ఎంపీ నిషికాంత్ దూబే.. ఆయన్ను లోక్‌సభ నుంచి బహిష్కరించాలని డిమాండ్ చేస్తూ స్పీకర్‌కు నోటీసు ఇచ్చారు. రాహుల్ సభ్యత్వాన్ని రద్దు చేయడమే కాకుండా ఆయన ఎన్నికల్లో పోటీ చేయకుండా జీవిత కాల నిషేధం విధించాలని దూబే కోరారు. ఈ క్రమంలోనే అసలు రాజ్యాంగ బద్ధంగా ఒక ఎంపీని సభ నుంచి ఎలా బహిష్కరిస్తారు? దానికి ఉన్న ప్రక్రియ ఏమిటి? అనే అంశాలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారా యి.ఎంపీ బహిష్కరణ ప్రక్రియ ఎలా సాగుతుందంటే..? లోక్‌సభ సభ్యుడిని తొలగించడం అనేది ఒక సుదీర్ఘమైన, చట్టబద్ధమైన ప్రక్రియ. ఇది ప్రధానంగా ఐదు దశల్లో సాగుతుంది. ముందుగా సభలోని ఏ సభ్యుడైనా మరో సభ్యుడిపై



ఫిర్యాదు చేస్తూ స్పీకర్‌కు అధికారికంగా నోటీసు ఇవ్వవచ్చు. అయితే ఈ ఫిర్యాదును పరిశీలించిన స్పీకర్.. దానిని ప్రివిలేజ్ కమిటీకి లేదా ఎథిక్స్ కమిటీకి విచారణ నిమిత్తం పంపిస్తారు. ఈ కమిటీ ఆరోపణలపై లోతైన విచారణ జరుపుతుంది. అవసరమైతే సాక్షులను పిలుస్తుంది. అలాగే ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎంపీకి తన వాదనను వినిపించుకునే అవకాశం కూడా ఇస్తుంది. విచారణ అనంతరం కమిటీ తన నివేదికను, సిఫార్సులను సిద్ధం చేస్తుంది.ఆ తర్వాత కమిటీ ఇచ్చిన నివేదికను లోక్‌సభలో ప్రవేశపెడతారు. ఒకవేళ ఆ ఎంపీ తప్పు చేసినట్లు కమిటీ నిర్ధారించి, బహిష్కరణను సిఫార్సు చేస్తే.. దానిపై సభలో తీర్మానం ప్రవేశ పెడతారు. సభకు హాజరైన సభ్యుల్లో మెజారిటీ సభ్యులు ఆ తీర్మానానికి మద్దతుగా ఓటు వేస్తే.. సదరు ఎంపీ సభ్యత్వం వెంటనే రద్దు అవుతుంది. 2023లోనూ రాహుల్ గాంధీపై బహిష్కరణ..రాహుల్ గాంధీకి బహిష్కరణలు కొత్తేమీ కాదు. 2023లో 'మోదీ ఇంటిపేరు' వ్యాఖ్యలపై సూరత్ కోర్టు ఆయనకు రెండేళ్ల జైలు శిక్ష విధించింది. అప్పుడు 'ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951' లోని సెక్షన్ 8(3) ప్రకారం ఆయన సభ్యత్వం ఆటోమేటిక్‌గా రద్దు అయింది. అయితే చట్టం ప్రకారం.. ఏదైనా క్రిమినల్ కేసులో రెండేళ్లు లేదా అంతకంటే ఎక్కువ శిక్ష పడితే ఎంపీ పదవి పోతుంది. కానీ సుప్రీం కోర్టు ఆ శిక్షపై స్టే విధించడంతో రాహుల్ సభ్యత్వం పునరుద్ధరించబడింది.

# రష్యా నుంచి 288 ఎస్-400 క్షిపణులు. డిఫెన్స్ ప్యానల్ పచ్చజెండా

**న్యూఢిల్లీ:** భారత రక్షణ రంగ పటిష్టత దిశగా మరో కీలక ముందడుగు పడింది. రష్యా నుంచి 288 ఎస్-400 (౹ా-400) క్షిపణుల కొనుగోలుకు రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలో డిఫెన్స్ అక్విజిషన్ కౌన్సిల్ సుమారు రూ. 10,000 కోట్ల ఒప్పందానికి (౹ాశీచీ) గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఫాస్ట్ ట్రాక్ పద్ధతిలో జరిగే ఈ కొనుగోళ్లలో 120 స్వల్ప శ్రేణి క్షిపణులు, 168 సుదీర్ఘ శ్రేణి క్షిపణలు ఉన్నాయి. ఇప్పటికే కాంట్రాక్ట్ జరిగిన మరోరెండు ఎస్-400 వ్యవస్థలు ఈ ఏడాది జూన్, నవంబర్‌లో భారత్‌కు అందనున్నాయి.'ఆపరేషన్ సిందూర్' సమయంలో ఉపయోగించిన క్షిపణుల నిల్వలను పునరుద్ధరించడం, వాయి రక్షణ సామర్థ్యాన్ని పెంచుకోవడం తాజా కొనుగోళ్ల ముఖ్య ఉద్దేశం గా డిఫెన్స్ వర్గాలు తెలిపాయి. ఇదేవిధంగా చైనా, పాకిస్థాన్ సరిహద్దుల వద్ద భారత వాయు రక్షణ వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని, 400 కిలోమీటర్ల పరిధిలో వైమానిక ఏడాది తలెత్తిన ఉద్రిక్తతలు, ఆపరేషన్ సిందూర్ సమయంలో ఎస్-400 వ్యవస్థ శత్రువుల వెన్నులో చలిపుట్టించింది. 314 కిలోమీటర్ల దూరంలోని పాక్ యుద్ధ విమానాన్ని కుప్పకూల్చింది. ఆదంపూర్, భుజ్ సెక్టార్లలో ఈ వ్యవస్థను మోహరించడంతో పాక్ గత్యంతరం లేని పరిస్థితుల్లో తమ యుద్ధ విమానాలను ఆఫ్ఘనిస్థాన్, ఇరాన్ సరిహద్దులకు తరలించాల్సి వచ్చింది. ప్రస్తుతం కొనుగోలు చేయనున్న 400 కి.మీ, 200 కి.మీ, 150 కి.మీ, 40 కిలోమీటర్ల శ్రేణి క్షిపణులు

Printed, Published & Owned by Boda prakash s/o krishna h.no 3-2 satyanarayana puram Edulapuram khammam rural Telanagana 507003 , Printed at Maddineni Nageshwara Rao , H.NO 1-17-18 , Svn Colony, Edulapuram, khammam rural Telanagana 507003, EDITOR : Boda prakash PH : 9000005078 & 9133935333 , RNI. NO TGTEL/26/A0372. EMAIL: manamahati@gmail.com